18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 02 ఫిబ్రవరి 2025 | పేజీలు 17

ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు

# కంది కొనుగోళ్లు చేయండి

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- రాచానపల్లిలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సునీత
- 2.5క్వింటాళ్ళు మాత్రమే కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన రైతులు
- వ్యవసాయశాఖ మంత్రితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే సునీత
- రైతులు దళారీల చేతుల్లో మోసపోవద్దని ఎమ్మెల్యే సూచన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :



కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు పండించిన కంది పంటను మొత్తం కొనుగోళ్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని రాచనపల్లిలో కంది కొనుగోళ్లను ఆమె ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి

మిగతా 04 ▸▸



# స్టోర్ డీలర్ల బడా మోసం

చౌక ధాన్యపు బియ్యం నొక్కేస్తున్నారు

- త్రాసుపై డబ్బాల మీద డబ్బాలు పెట్టి మోసం
- ప్రతి లబ్ధిదారు నుంచి 2 నుంచి 4 కేజీల వరకు బియ్యం స్వాహా
- ప్రతినెల వందల క్వింటాళ్లు నల్ల బజారుకు తరలింపు
- కందిపప్పు సైతం బ్లాక్ మార్కెట్ లో అమ్మకాలు

తీవ్రంగా నష్టపోతున్న లబ్ధిదారులు



ధర్మవరం మేజర్ న్యూస్:

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని చౌక ధాన్యపు డిపోల ద్వారా ఉచితంగా రేషన్ అందిస్తోంది. డిపోల ద్వారా బియ్యం కందిపప్పు, చక్కెర రాగులు, జొన్నలు తదితర సరుకులు పంపిణీ చేస్తుంది. ప్రభుత్వ లక్ష్యానికి తూర్పు పొడుస్తూ చౌక ధాన్యపు డిపో డీలర్లు బడా మోసానికి పాల్పడుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఉచిత బియ్యమే కదా నొక్కేసి జేబులో నింపుకుంటే పోలే అనుకున్నట్లు ఉంది కొందరి డీలర్లు... అందుకు అన్నంత పని చేసేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుల నుంచి 2 నుంచి 4 కేజీల వరకు తూకాల్లో మోసం చేస్తుండడంతో లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోగా కందిపప్పుకు ఉన్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆ కందిపప్పును కూడా లబ్ధిదారులకు అందజేయకుండా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మేసుకొని పేదల కడుపు కొడుతున్నారు. ఇంకోవైపు డీలర్లు నాలుగైదు రోజులు మాత్రమే అమ్మకాలు జరిపి దుకాణాలు బంద్ చేసి లబ్ధిదారులను తీవ్ర ఇక్కట్లు గురి చేస్తున్నట్లు పేదల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతినెల వందల క్వింటాళ్లు తూకాల రూపంలో దోచేసిన బియ్యాన్ని నల్ల బజారుకు తరలించి సొమ్ము చేసుకునే పరిస్థితి జిల్లాలో చోటు చేసుకుంటోంది. ధర్మవరం పట్టణ, మండల పరిధిలో 52459 రేషన్ కార్డులు ఉండగా వీరి నుంచి ప్రతినెల 1000 నుంచి 1500 క్వింటాళ్ల వరకు అక్రమంగా దోచేస్తున్నట్లు తెలుస్తోంది.

**పేదల బియ్యం ఎలా నొక్కేస్తున్నారంటే..**

గతంలో ప్రభుత్వం రెండు రూపాయలకే కిలో బియ్యం పేదలకు అందిస్తుండగా కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక రూపాయికే బియ్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యాన్ని అందిస్తోంది. ఉచితమే కదా అని ఆసరాగా తీసుకున్న కొందరు

మిగతా 2లో



రాష్ట్ర డిజిపిని

## మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాని మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతన డీజిపి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# హోటళ్లలో కూర్చొని సంతకాలు..

సెలవులో ఉంటూ దస్త్రాలపై సంతకాలు



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులదే పెత్తనం

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సబ్ రిజిస్ట్రార్

సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :

కదిరి సబ్ రిజిస్టార్ ప్రతి రోజూ వందలాది మందితో కిటకిటలాడుతూ ఉంటోంది. కదిరి సబ్ రిజిస్టార్ పరిధిలో 7 మండలాలు కిందకు వస్తాయి. కానీ కదిరి సబ్ రిస్టార్ విధులకు సెలవు పెట్టి ఓ టి.స్టాల్ నందు కూర్చొని తనకు పైకం వచ్చే దస్త్రాలను ఎంపిక చేసుకొని మరీ సంతకాలు చేస్తున్న సంఘటన కదిరి పట్టణంలో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే..కదిరి సబ్ రిజిస్టార్ శ్రీనివాసులు శుక్రవారం సెలవు ఉంటూ ముడుపులకు

మిగతా 3లో



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకు లు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచా మృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహా స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి

మిగతా 2లో

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికీ ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకుని, కుంకుమార్చన, వెండి కవచలంకరణ, ఆకుపూజ, విశేష పుష్పలంకరణ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజ నేయులు, అర్చక సమైక్య మండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రైవేట్ పాఠశాలల బస్సులు తనిఖీ చేసిన సిఐ జయనాయక్



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డు ప్రధాన రహదారిలో వాహనాలను సిఐ జయ నాయక్ శనివారం పాఠశాల బస్సును ప్రత్యేకంగా తనిఖీ చేశారు. అన్ని రకాల అనుమతులు ఉన్నాయా లేదా అని బస్సులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించడంతో పాటు సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను చలానాలు విధించామన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉత్సవమూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకు లు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

### గవి మఠం బ్రహ్మోత్సవాలు

## సజావుగా నిర్వహించండి

### గవి మఠం పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకున్న సహాయ కమిషనర్, గవి మఠం సిబ్బంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని గవి మఠం ఆరవ పీఠాధిపతి శ్రీ చన్న బసవ రాజేంద్ర స్వాములు తెలిపారు. శనివారం కర్ణాటకలోని తుముకూరు మఠంలో ఉన్న పీఠాధిపతులను గవి మఠం సహాయ కమిషనర్, మేనేజర్ రాణి తమ సిబ్బందితో కలిసి స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ రాణి, సిబ్బంది వచ్చే మార్చి నెలలో జరిగే గవి మఠం చంద్రమౌళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై చర్చించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, రథోత్సవానికి పెద్ద ఎత్తున హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రెవిన్యూ, పోలీసు, గ్రామపంచాయతీ తో పాటు అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకొని గవి మఠం బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర స్వాములు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, మటన్ ఏజెంట్ రాజన్న గౌడ్ పాల్గొన్నారు.

# స్టోర్ డీలర్ల బడా మోసం

▸▸ మొదటి పేజీ తరువాయి

డీలర్లు పేదల కడుపు కొట్టి స్వాహా పర్వానికి తెర లేపుతున్నారు. అందులో భాగంగా తూకాల్లో మోసం చేయడానికి ఎంచుకున్నారు. ఇనుప డబ్బాలతో తూకాలు వేయడం ద్వారా రేషన్ కార్డు కెపాసిటీని బట్టి రెండు నుంచి నాలుగు కేజీల వరకు లబ్ధిదారుడు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వీటివల్ల 20 కేజీలు వచ్చే రేషన్ కార్డుదారులకు 17 నుంచి 18 కేజీలు వస్తుండగా మిగిలిన రెండు నుంచి మూడు కేజీలు లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తోంది ఈ లెక్కన ధర్మవరం పట్టణ మండల పరిధిలోని దాదాపు 5 2459 రేషన్ కార్డుదారులు ఉండగా ప్రతినెల 1000 నుంచి 1500 కింటాలు బియ్యాన్ని డీలర్లు మోసం కారణంగా పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది.

**ఎక్కడ చూసినా ఇనుప డబ్బాల తోనే..**

ప్రస్తుతం ఏ చౌక ధాన్యపు డిపోలోకి వెళ్లిన ఇనుప డబ్బాలే దర్శనమిస్తాయి. డీలర్ ఏర్పాటు చేసుకున్న డబ్బాలలో బియ్యం పోసి తూకం ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నారు. డబ్బా తూకం భారీగా వస్తుండడంతో లబ్ధిదారుడు ఆ డీలర్ చేతిలో మోసపోయే పరిస్థితి ఏర్పడుతోంది. జోగోనుకుంట ప్రాంతానికి చెందిన ఓ డీలర్ డబ్బాల మీద డబ్బా పెట్టి తూకాలు ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొందరు లబ్ధిదారులకు 35 కేజీలు వచ్చే పరిస్థితి ఉంటుంది. అలాంటివారికి ఒకేసారి రెండు ఇనుప డబ్బాలు పెట్టి తూకాలు ఇవ్వడం ద్వారా భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

**కందిపప్పు నల్ల బజారుకు తరలిస్తూ...**

ప్రభుత్వం సబ్సిడీపై తక్కువ ధరకే కందిపప్పు పేదలకు అందిస్తోంది. ఈ కందిపప్పు కూడా చౌక ధాన్యపు డీలర్లకు రెండు నెలలకు ఒకసారి



అందిస్తున్నట్లు తెలుస్తోంది. కందిపప్పుకు భారీగా డిమాండ్ ఉండడంతో చౌక ధాన్యపు డిపో కి కందిపప్పు రాగానే రాత్రి నల్ల బజారుకు తరలించి తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. బ్లాక్ మార్కెట్లో కిలో 80 రూపాయల వరకు అమ్మేసుకుంటున్నట్లు లబ్ధిదారులే పేర్కొంటున్నారు. దీంతో పేదలకు కందిపప్పు అందని ద్రాక్ష పండులా తయారైంది. అంతేకాకుండా కొందరు డీలర్లు అయితే నాలుగైదు రోజులు మాత్రమే అమ్మకాలు జరిపి దుకాణం బందు చేస్తున్నడంతో పేదలు తీవ్ర ఇక్కట్లు గురవుతున్నట్లు తెలుస్తోంది. చక్కెర కిలో 36 రూపాయలు అమ్మాల్సి ఉండగా 40 రూపాయలు పేదల నుంచి వసూలు చేస్తున్నట్లు పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు..**

చౌక ధాన్యపు డిపోలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు మోసాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు పేదల నుంచి వ్యక్తమవుతున్నాయి. డీలర్లతో కొందరు అధికారులు కుమ్మక్కై అక్రమార్చనలో భాగస్వాములు కావడం వల్లనే తాము ఎదిరించలేని పరిస్థితి ఏర్పడుతోందని కొందరు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అవినీతి మోసాలను అరికట్టి పేదలకు అందాల్సిన రేషన్ సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ,అనంతపురం టిడిపి పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వృద్ధులకు,వితంతులకు 4 వేల పెన్షన్, వికలాంగులకు 6వేల పెన్షన్ సొమ్మును లబ్ధిదారులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు,ఆర్బీకే నవీన్ కుమార్,టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు, లక్ష్మమయ్య, శివయ్య, ఓబుళపతి, రామాంజనేయులు, మల్లికార్జున, శ్రీనివాస్ ఆచారి,లక్ష్మమయ్య, ఎర్రిస్వామి, రామమూర్తి, వెంకటేష్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు

# అడ్డాగా మామిడి తోట

### తోటలో డ్రిప్ పరికరాలు అపహరించిన దుండగులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయానికి తూర్పు భాగంలో ఉండే కూడేరు సూర్యనారాయణకు చెందిన పొలంలో, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పొలం యజమాని శనివారం సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తోట యజమాని మాట్లాడుతూ ప్రతిరోజు తాగుబోతులు మద్యం సీసాలతో గ్రూపులుగా చేరి మందు పార్టీలు చేసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు అని తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే ప్రశ్నిస్తే తోట యజమాని పై దాడుకు దిగుతూ ఉన్నారని తెలిపారు. సుమారు 150 మామిడి చెట్లు నాటానని ఇప్పుడు పూర్తి పాకానికి వచ్చిన సమయంలో మందుబాబులు మందుల్లో మంచింకు కాయలు పీకి తోట మొత్తం నాశనం చేస్తూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని స్థానికులు కమ్మూరు, అరువుకూరు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అనునిత్యం తోటలోకి వచ్చి జూదము, వ్యభిచారముకు అడ్డాగా మారుస్తూ, సుమారు నాలుగు ఎకరాలకు సరి పడ డ్రిప్ పరికరాలు, కరెంటు సర్వీస్ వైరు, వాటర్ పెట్టే, ధ్వంసం చేసి దుండుగలు అపరించుకొని పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ నాకు నష్టం చేకూర్చిన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

### బెలుగుప్ప మండలంలో

## "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు పంపిణీలో భాగంగా



బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,689 పెన్షన్లకు గాను 5318 పంపిణీ చేయడం జరిగిందని 93.48 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన 371 పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

## అపిలేపల్లికి చేరుకున్న నూతన రథం

### కోలాహలంగా స్వాగతం పలికిన గ్రామప్రజలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆపిలేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి రథోత్సవానికి నూతనంగా నిర్మించిన రథం శనివారం ఆపిలేపల్లి గ్రామానికి చేరుకొంది. దీంతో కుల, మతాలకు అతీతంగా వేలాదిమంది గ్రామప్రజలు నూతన రథానికి ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికారు. మండల పరిధిలోని ఆపలేపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలోని పౌర్ణమి రోజున బొబ్బల్ల కుంట ఆంజనేయస్వామి రథోత్సవం అర్ధరాత్రి 12 గంటల్లో అంగరంగ వైభవంగా జరుగుతుంది. అందులో భాగంగా గతసంవత్సరం రథోత్సవం సంధర్భంగా రథం లాగుతున్న సమయంలో రథోత్సవం ఒరిగిపోయిన సంగతి తెలిసిందే. ఐతే ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు. రథం విరిగిపోవడంతో వచ్చే రథోత్సవానికి నూతనరథం తయరుచేయలన్న మంచి ఆలోచనతో గ్రామసర్పంచ్ హసీనాబీ అతావుల్లా, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. కర్ణాటకలోని గదగ్ వద్ద ఒక్కకోటి 20లక్షల రూపాయలతో నూతన వ్రత నిర్మాణాన్ని ప్రారంభించారు. రథ నిర్మాణం పూర్తి కావడంతో అక్కడినుండి పెద్దలారీలు గతాన్ని ఆపిలేపల్లికి తీసుకోరాటంతో వందలాది మంది ప్రజలు నూతన రథానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి స్వాగతం పలికినారు. ఒక సంవత్సరంలో కోటిపై చిలుకు చెందాలని వసూలు చేసి నూతన రథాన్ని ఏర్పాటు చేయడంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు కీలకపాత్ర పోషించారు.కులమత రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలందరూ మొక్కవోనియ దీక్షతో చెందాలని వసూలు చేసి నూతన రథ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇంత పెద్ద మహోన్నత కార్యక్రమానికి శ్రీకారంచుట్టి ఒక సంవత్సరంలోపు వారు అనుకున్నట్టు ప్రజల ఆరాధ్య దైవమైన ఆంజనేయస్వామి నూతన రథని నిర్మించడం చాలా సంతోషమని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హెూటళ్లలో కూర్చొని సంతకాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆశపడి రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. కదిరి సబ్ రిజిస్టార్ కార్యాలయంలోకి వచ్చే 7 మండలాల్లో వ్యవసాయ భూముల్లో కొందరు రియాల్టర్లు ప్లాట్లు వేయగా, ఆ యజమానులతో కుమ్మక్కై వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుండి రిజిస్ట్రేషన్ ఫీజు పెంపు చేయడంతో జనవరి 31వ తేదీనే సబ్ రిజిస్టార్ పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు చేసినట్లు విన్పిస్తున్నాయి. అలాగే ఈసీ, ఆర్‌హెచ్‌ల కనీస ఫీజు కంటే రెట్టింపు మొత్తంలో రుసుము వసూలు చేయడం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులదే హవా కొనసాగుతోంది. సబ్ రిజిస్టారే కొందరు ప్రైవేటు వ్యక్తులను నియమిం చుకొని, కీలకమైన డాక్యుమెంట్లను సైతం వారికి అప్పగిస్తున్నారని విమర్శలు విన్పిస్తున్నాయి. దీనితో ప్రైవేటు వ్యక్తులు ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించుకొని, వసూళ్లకు పాల్పడుతున్నారు. కార్యాలయంలో ఎప్పుడూ చూసినా ప్రైవేటు వ్యక్తులు డాక్యుమెంట్లు, రికార్డులను చూస్తున్నా కూడా పట్టించుకొనే వారు లేరు. అలాగే పట్టణంలోని చాలా ప్రాంతాల్లో అక్రమంగా లేఔట్లు వేశారని, వాటిని క్రమబద్ధీకరించు కొనేందుకు పట్టణాభివృద్ధికి వన్ పర్సంట్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పట్టణ వాసులు వారి ఖాళీ స్థలాలకు 0.2 వీఎల్‌టీ చెల్లించి మున్సిపల్ అభివృద్ధి చేయాలని అధికారులు కోరడం జరిగింది. ఇదే అదునగా సబ్ రిజస్టార్ అక్రమంగా రియాల్టర్లు వేసిన ప్లాట్లకు క్రమబద్ధీకరణకై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, ఇదంతా ఆయన నియ మించుకొన్న ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఈ దందా కొనసాగుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి సబ్ రిజిస్టార్ గండి కొడుతూ.. ఆయన ఆదాయం పెంచుకొంటు న్నారని కదిరి పట్టణ వాసులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా టి.స్టాల్ నందు సబ్ రిజిస్టార్ సంతకాలు పెట్టడంపై కదిరిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కామన్ మెస్ హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థుల ఆందోళన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కామన్ మెస్ హాల్లో పీజీ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదేవి ధంగా విద్యార్థులకు త్రాగడానికి మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ చరిత్రలో ఎన్న డూ లేనటువంటి విధంగా కొత్త పద్ధతులను అమలులోకి తీసుకురావడానికి విద్యార్థులు వ్యతిరేకించడం జరిగింది. విద్యార్థులు హాస్టల్ లో నుంచి మెస్ హాల్‌కు ప్లేట్లు, గ్లాస్‌లు తీసుకుని రావడం పద్ధతిని విద్యార్థులు విమర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్టర్ రమేష్ బాబు వచ్చి హాస్టల్లో భోజనం చేయడానికి ప్లేట్లు, గ్లాస్‌లు పాత పద్దతి లో నే అమలు చేస్తామని వారికి కావాల్సిన హాస్టల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఉన్న సమస్యలను పరిష్కరిస్తాము అని చెప్పి విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగిం ది. హామీ ఇవ్వడంతో విద్యార్థులు అందరూ ధర్నాను విరమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కార్యదర్శి రమణయ్య, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు హేమంత్ కుమార్ తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.

## కేజీబీవీ స్కూలుకు కుట్టు మిషన్లు వితరణ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేజీబీవీ స్కూలుకు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు కుట్టుమిషన్లను వితరణ చేశారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల మాట్లాడుతూ అడిగిన వెంటనే విద్యార్థులకు కుట్టు మిషన్లు వితరణ చేసిన ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రఘువీరా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరం అన్నారు. ప్రతి విద్యార్థి కి చదువుతో పాటు చేతివృత్తి లో కూడా నైపుణ్యం సంపాదించాలని నేటి సమాజం సవాళ్లతో కూడుకున్నది అని అలా జీవితంలో చదువులో సవాళ్లను ఎదుర్కొనే విధంగా మనం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీకాంత్, కేజీబీవీ ఉపాధ్యాయులు, టైలరింగ్ లో శిక్షణ తీసుకున్న మనోహరి, సౌమ్య, భారతి, మౌనిక పాల్గొన్నారు.

## ఐటిఐలో టెక్ కార్నర్ ఏర్పాటు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐ లో టెక్ కార్నర్ను ఏర్పాటు చేసినట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తి తెలిపారు. ఐటిఐ లోని డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ ట్రేడ్ లకు ఆధునిక టెక్నాలజీతో విద్యను అందించాలన్న ప్రధాన సంకల్పంతో మహేంద్ర అండ్ మహేంద్ర వారి సహకారంతో సెంటం ఫౌండేషన్ టెక్ కార్నర్ ని ఐటిఐ లో రూపొందించింది. రూ 4.50 లక్షల వ్యయంతో రూపొందించిన ల్యాబ్ నుంచి ఆన్లైన్ క్లాసులు కూడా వినవచ్చని సెన్టం ఫౌండేషన్ ప్రతినిధి నవీన్ తెలియజేశారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఫోర్ స్ట్రోక్ ఇంజిన్ తో ఎన్నో రకాలైన ట్రేడ్ ప్రాక్టికల్స్ చేయడమే కాకుండా ఇది రియల్ టైం ఎక్స్పీరియన్స్ గా విద్యార్థులకు చక్కగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. చక్కటి ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థుల సాంకేతిక నైపుణ్యానికి దోహదపడుతున్న మహేంద్ర అండ్ మహేంద్ర, సెన్టం ఫౌండేషన్ వారికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ తులసి రాముడు అధ్యాపకులు ఇషాక్ బాషా కృష్ణ ప్రసాద్, విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా పాఠాలు విన్నారు.

## సామాజిక పింఛన్ల పంపిణీని పర్యవేక్షించిన గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. శనివారం పట్టణంలోని పలు కాలనీల్లో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీనివాస్ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్డీవో శ్రీనివాస్ స్థానిక అధికారులతో కలిసి పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి లబ్ధిదారులను తెలుసుకున్నారు. డ్రైవర్ కాలనీలోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆర్డీవో సామాజిక పింఛన్లను అందజేశారు. ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్ల సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాస్ లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ రామకృష్ణ, గ్రామ సర్వే నాయక్, తెదేపా నాయకులు నింబగల్లు సిద్ధప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 15వ వార్డులో నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వయంగా పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ అందిస్తూ ఎలా సహాయం అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఒకటో తేదీ ఉదయమే తలుపు తట్టి ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పింఛనే అందిస్తున్నామని మా పెద్ద కొడుకు( నారా చంద్రబాబు నాయుడు ) మమ్మల్ని నాడు 200రూపాయల పింఛను నేడు 4000 రూపాయలకు పెంచి, అలాగే వికలాంగులకు 6000, దివ్యాంగులకు 15000 ఇచ్చి ఆదుకుంటున్నాడని, ఆయనకు రుణపడి ఉంటాం అంటూ వారు చెప్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కేవలం గుంతకల్లు నియోజకవర్గంలోనే 36,243 పింఛన్లు సుమారు 16కోట్ల14 లక్షల30వేల రూపాయలు ప్రతినెలా అందుతున్నాయి. 63 లక్షల పింఛన్దారుల కు 2719 కోట్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ, తలారి మస్తానప్ప, లాయర్ కృష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, లక్ష్మీనారాయణ, హనుమంతు, ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ వార్షిక ఆదాయంలో రూ.12లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు హర్షనీయం

### టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ వార్షిక ఆదాయంలో



రూ. 12లక్షలు సంపాదించిన ఆదాయ పన్ను మినహాయింపు దేశ మధ్యతరగతి ప్రజల, ఉద్యోగులకు గొప్ప పరిణామం అని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ను వార్షికోదాయంలో రూ. 12 లక్షల వరకు జీరో టాక్స్ మధ్య తరగతి వారు ఉద్యోగులు సర్వత్ర ప్రశంసలు కురిపిస్తున్నారు. ఉద్యోగుల్లో 75 శాతం 12 లక్షల కంటేతక్కువ జీతాలు పొందే వారే ఉన్నారు. ఇది వారికి పెద్ద ఉపశమనం కలిగించే విషయం అని, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తుందన్నారు. పేదలు మహిళలకు రైతులకు సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారని, కీలక రంగాలకు బడ్జెట్ కేటాయించారన్నారు.



## సేల్స్, మార్కెటింగ్‌పై ఎస్వీ కళాశాలలో ముగిసిన శిక్షణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని ఎస్ వి డిగ్రీ , పిజి కళాశాలలో ఏపీ ఎస్ఎస్ డి సి, హెచ్ సిసిబి –వై ఫోర్ డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీకాం ద్వితీయ సంవత్సరం , బిబిఏ విద్యార్థులకు సేల్స్ అండ్ మార్కెటింగ్ పై గత మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ వ్యాపారంలో అభివృద్ధి చెందాలంటే మార్కెటింగ్ నైపుణ్యాలు కీలక భూమిక పోషిస్తాయని, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. అలాగే ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం వలన సమాజంలో వృత్తి విద్య తోనే ఉపాధి అవకాశాలు విరివిగా లభిస్తాయని తెలిపారు.కళాశాల ఏవో ఎ .శ్రీనాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని నేర్చుకొన్న అంశాలను ఆచరణలో పెట్టడం వలన ఉద్యోగాలలో ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చునని సభాముఖంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్లేస్మెంట్ ఆఫీసర్ యస్.సాయి రామ్,కామర్స్ అండ్ మానేజ్మెంట్ విభాగాధిపతి డా. టి .వినయ్ కుమార్ ఏపీ ఎస్ ఎస్ డి సి నాన్ టెక్నికల్ ఆఫీసర్ కె.నీరజ,హెచ్ సిసిబి –వై ఫోర్ డి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ షైక్ ఖలీల్ బాషా అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగర శివారులోని పాపంపేట బిందెలోళ్ల కాలనీలో బాబూల్లా(32) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. నిత్యం తన భార్యతో ఘర్షణ పడుతుండగా అతనిపై విరక్తి చెంది ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో తీవ్ర మనస్తపం చెందినా అతను జీవితం పై విరక్తి చెంది తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గమనించిన స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు 2003-04సంవత్సరం పూర్వ విద్యార్థుల కలయిక... గురువులకు సన్మానం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 2003-04వ సంవత్సరంలో బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో కలుసుకోవడం జరుగుతుందని పూర్వ విద్యార్థులు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 2003-04 సంవత్సరంలో చదివిన విద్యార్థులు దాదాపు 200మంది ఉన్నామని వారు ఎక్కడెక్కడో స్థిరపడ్డారని వారంతా ఆదివారం రోజు కలుసుకొని విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానిస్తామని తెలిపారు.

## "ఫీజు పోరు" పోస్టర్ల ఆవిష్కరణ

### హామీల అమలుకై తరలి రావాలని పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, మరియు స్కాలర్ షిప్పుల బకాయిలు రూ.3,900 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వ తేదీన చేపట్టిన" ఫీజు ఫోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపు నిచ్చారు. అందుకు సంబందించిన పోస్టర్లను తని నివాసంలో శనివారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్ప, మాజీ చేర్మెన్ ఉపేంద్ర రెడ్డితో పాటు వివిధ శ్రేణుల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఆలయ పునరుద్ధరణకు

# రూ.కోటి మంజూరు

### మంత్రికి ప్రభుత్వ విప్ కాలవ కృతజ్ఞతలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసుల విజ్ఞప్తి మేరకు రాయదుర్గం మండలం డి. కొండాపురంలోని పెద్ద తిమ్మప్ప స్వామి ఆలయ పునరుద్ధరణ కోసం సర్వశ్రేయో నిధి నుండి రూ.కోటి రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనకు రాసిన లేఖలో నిధుల మంజూరు గురించి పేర్కొన్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శనివారం వెల్లడించారు. నిధుల విడుదలపై శనివారం ఆ శాఖా కమిషనర్ ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. పాలనా పరమైన ఆమోదంతో తదుపరి చర్యలు తీసుకుని పనులు జరిగేలా చూడాలని మంత్రి సూచించారన్నారు. తన వినతి మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రికి కాలవ కృతజ్ఞతలు తెలియచేశారు. కొండాపురంతో పాటు కణేకల్లు మండలం నుండి కూడా ఈ ఆలయానికి భక్తులు వస్తుంటారు. వారు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కాలవ శ్రీనివాసులును కోరడంతో ఆయన మంత్రి ఆనం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేశారు. మొత్తం రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మితం కానున్న కొండాపురం తిమ్మప్ప ఆలయానికి ప్రభుత్వం ఇచ్చే కోటి రూపాయలకు తోడు భక్తులు రూ.25లక్షలు సమకూర్చుకోవాలని ఆయన సూచించారు.

### భూముల విలువ పెంపుతో

# ఖజానాకు కాసులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే దిశగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు భూముల మార్కెట్ విలువ పెంపు ఫిబ్రవరి ఒకటో తేదీ శనివారం నుంచి అమలులోకి వచ్చింది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రాథమికంగా (ఫారం-1,2,3,4) లను ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నోటీస్ బోర్డ్ లో కక్ష దారుల సౌలభ్యం నిమిత్తం ప్రదర్శించారు. తాడిపత్రి సబ్ రిజిస్టర్ కార్యాలయాల పరిధిలో తాడిపత్రి మున్సిపాలిటీ తో పాటు 67 గ్రామాలు ఉన్నాయి.

#### సవరించిన విలువ ప్రకారం

తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.58 కోట్ల ఆదాయాన్ని గడించాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు ఇందులో సగానికి సగం కూడా లక్ష్యాన్ని సాధించలేకపోయారు. ఏడాది జనవరి ఒక నెలలోనే రూ.4 కోట్లకు పైగా ఆదాయాన్ని గడించాల్సి ఉండగా ఇందులో రూ.2 రెండు కోట్ల పైచిలుకు మాత్రమే ఆదాయం వచ్చింది. ఖాళీ స్థలాలకు 10 శాతం, వాణిజ్య ప్రాంతాలకు 15 శాతం, వ్యవసాయ భూములకు ఎకరాకు రూ. లక్ష వరకు పెంచారు. నూతనంగా పెంపు ద్వారా అదనంగా మరో రూ. నాలుగు కోట్ల పై చిలుకు వరకు ఆదాయం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

#### గురు, శుక్రవారాల్లో భారీగా లావాదేవీలు

ఓవైపు కొత్త మార్కెట్ ధరల కంప్యూటరీకరణ, మరోవైపు పోటెత్తిన దస్తావేజుల అప్లోడ్ తో శుక్రవారం రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్ పై విపరీతమైన ఒత్తిడి పెరిగి తరచూ మొరాయించింది. ఫలితంగా రిజిస్ట్రేషన్ దారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పెంచిన భూముల మార్కెట్ విలువ శనివారం నుంచి అమలులోకి వచ్చినందున గురు, శుక్రవారాల్లో తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జనంతో కిటకిటలాడింది. శుక్రవారం ఒక్కరోజే సాయంత్రానికి 90 దస్తావేజుల రిజిస్ట్రేషన్ పూర్తయింది. సాధారణ రోజుల్లో ఈ పరిస్థితి లేదు. గత నాలుగు రోజులుగా భారీగా లావాదేవీలు నడిచాయి. శుక్రవారం రాత్రి 7 గంటల తర్వాత సర్వర్ సమస్య తగ్గడంతో దస్తావేజుల రిజిస్ట్రేషన్ ఊపందుకుంది.దాదాపు అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించినట్లు సబ్ రిజిస్టర్ శివ శంకర్ నారాయణ తెలిపారు.

### ఎకరాకు 5 క్వింటాళ్ల వరకు

# కంది కొనుగోలు చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి



సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కంది పంట విక్రయించడానికి వచ్చిన రైతులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఈసారి అకాల వర్షాలు, చలి ప్రభావం వెంటాడినా కంది పంటను పండించామని రైతులన్నారు. అయితే ఎకరాకు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని.. కానీ ప్రభుత్వం కేవలం రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు చేస్తోందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసి కంది కొనుగోళ్లకుసంబంధించిన అంశాల గురించి మాట్లాడారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఈసారి వేరుశెనగ పంట కూడా దెబ్బతిందన్నారు. తీవ్ర ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ కంది పంటను పండించారన్నారు. ప్రభుత్వం కంది కొనుగోళ్ల పై హర్షం వ్యక్తం చేసినప్పటికీ.. పూర్తిస్థాయిలో పంట కొనుగోలు చేయకపోతే.. తాము ఎక్కడికి వెళ్లి అమ్ముకోవాలన్న ఆవేదన వారిలో ఉందన్నారు. అందుకే ప్రభుత్వం ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ మంత్రి హామీ ఇచ్చారని.. త్వరలోనే సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. అధికారులు కూడాదీనిపై ప్రభుత్వానికి నివేదించాలన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతులెవరూ దళారీల చేతిలో పడి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎం వేణుగోపాల్, టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మార్క్ ఫెడ్ మేనేజర్ పిఎం పిన్నేశ్వరి, కేడిఏ ఎం రవి, ఏవో శశికళ, ఏఈఓ మురళి, రాచానుపల్లి పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో సమగ్ర శిక్ష విభాగాన్ని

# అవినీతి మయం చేశారు

- నాడు-నేడు పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరిగింది
- పెండింగ్ పనులు పూర్తి కావాలి.. పాఠశాలల్లో మౌళిక వసతులు ఉండాలి
- సమగ్ర శిక్ష అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం
- వంద రోజుల యాక్షన్ ప్లాన్ తో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశం



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్):** ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన సమగ్ర శిక్ష విభాగాన్ని పూర్తిగా అధ్వాన్నంగా మార్చారని గత ప్రభుత్వంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఆమె సమగ్ర శిక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష విభాగంలో ఉన్న పాఠశాలల్లో జరుగుతున్న పనులు, మౌళిక వసతులు, సిబ్బంది కొరత వంటి అంశాల గురించి సమీక్ష జరిపారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు సంబంధించి సివిల్ వర్క్స్, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల నిర్మాణాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల గురించి తెలుసుకున్నారు. కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్స్ కు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విభాగంలో ఉన్న ఖాలీల వివరాలను తెలుసుకున్నారు. నాడు-నేడు కింద గతంలో ఎన్ని పనులు చేపట్టారు, అందులో ఎన్ని పూర్తయ్యాయి, పెండింగ్ లో ఉన్న పనులేంటి అన్న వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆత్మకూరు, కురుగుంట, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లోని మొత్తం 5కేజీబివి జూనియర్ కళాశాలల్లో డార్మిటరీలతో పాటు అదనపు భవనాల నిర్మాణానికి 12.50కోట్లు మంజూరయ్యాయని.. టెండర్లు పిలవడానికి సిద్ధంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ భవనం నిర్మాణం కోసం 29.10లక్షలు మంజూరు, రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ భవనం నిర్మాణం కోసం 29.10లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. బీసీ వెల్ఫేర్ నుంచి పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల, చెన్నేకొత్తపల్లి బీసీ బాలుర హాస్టల్లో త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సమస్య ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. రాప్తాడు మోడల్ స్కూల్ మరమ్మతులు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వెల్ఫేర్ నుంచి చెన్నేకొత్తపల్లి బాలురు, బాలికల హాస్టల్స్ కు కొత్త భవనాల నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ నియామకాలు ఖాలీల వివరాలను సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలకు ఆట స్థలాలకు అవసరమైన స్థల సేకరణ చేయాలన్నారు. పెండింగ్ పనులకు అవసరమైన బడ్జెట్ వివరాలు ఇవ్వాలని.. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు తీసుకొస్తామని చెప్పారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల మరమ్మతులకు 44లక్షలు, నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల మరమ్మతులకు 25లక్షలతో పనులు చేపట్టాలన్నారు. మొత్తం అన్ని పనులు పూర్తి చేసేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. గత ప్రభుత్వంలో లాగా తప్పులు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేయాలన్నారు. ప్రభుత్వం విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తోందని.. మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# మొదలైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవిస్వర్ణోత్సవాలు

### ఉదయం నుంచి అమ్మవారికి పూజలు హెూమాలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ శాలివాహన గత శఖ 1946 శిశిర ఋతువు క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ తదియ శనివారం శ్రీ వాసవీ అమ్మవారికి ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 8:30 గంటలకు ప్రార్థనలు, గణపతి పూజ, కృచ్ఛరణము, నాంది సమారాధన, పుణ్యహవా చనం, మహా సంకల్పం, ఋత్విక్ గర్వనం, మధుపర్కం, బ్రహ్మకూర్చ హెూమం, జీర్ణ అష్ట బంధ హెూమం, అష్ట బంధ శుద్ధి, అష్ట బంధ లేపన, బింబశుద్ధి హెూమం వేద పండితులచే, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో భార్యాభర్తలు, ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు సాయంత్రం విమాన కలశ శుద్ధి, విమాన కళశ హెూమం, ఆదివాసహెూమం, వాస్తు హెూమం, రాక్షోఘ్న హెూమం నవ చండి పారాయణం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు నడుమ నిర్వహించి, అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం, నిర్వహించారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారి దేవాలయంను ప్రత్యేకంగా పూలతో మరియు లైటింగ్లతో సుందరంగా అలంకరించారు వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సభ్యులకు భోజన సౌకర్యం కల్పించారు, క్రోధినామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి రెండవ తేదీ ఆదివారం ఉదయం 7:30 గంటలనుంచి కార్యక్రమాలు ప్రారంభమైతాయని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులతో పాటు ఆర్యవైశ్య కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రజకుల కులదేవుడు మడివాల మాచయ్యకు నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో రజకుల కులదేవుడు మడివాల మాచయ్య జయంతిని చాకలి ఐలమ్మ కాలనీలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు భూషణ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య అజయ్ మాచయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వమే జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగిందన్నారు. ఆయనకి మా అందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ,బికేస్ మాజీ ఉప సర్పంచ్ లలిత, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప, సిపిఐ శాఖ కార్యదర్శి యు సి నాగరాజు, నగర కార్యదర్శి వీరాంజి, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు శ్రీనివాసులు, జయప్ప, ఓబులేసు, వీర నారాయణప్ప, డీజిల్ పంపు మెకానిక్ శంకర, హరి తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు 95.27 శాతం పింఛన్ల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్, రూరల్ మండలంలోని 35 గ్రామ సచివాలయాల పరిధిలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ తొలిరోజు శనివారం 95.27 శాతం పూర్తయిందని ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. ఉదయం 6 గంటల నుంచి అన్ని గ్రామాల్లోనూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పింఛన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ సొమ్మును పంపిణీ చేశారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఫిబ్రవరి నెలకు 17,575 మంది పింఛన్ దారులకు రూ. 7,80,29,000 లు విడుదల కాగా, శనివారం ఫిబ్రవరి 1 తేదీన అన్ని సచివాలయాల పరిధిలో 16,770 మంది పింఛన్ దారులకు రూ.7,43,35,500 లు పంపిణీ (95.27 శాతం) చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మిగిలిన పింఛన్ దారులకు రెండు మూడు తేదీల్లో పంపిణీ పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## రొళ్లలో సర్వర్ సమస్యతో పెన్షన్ల పంపిణీకి అంతరాయం..



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో మండల వ్యాప్తంగా సర్వర్ సమస్య తో ఎర్రర్ కోడ్ అని వస్తుండడంతో పెన్షన్ల పంపిణీకి అంతరాయం కలిగింది ఈ సందర్భంగా సచివాల సిబ్బంది మాట్లాడుతూ.. సర్వర్ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి విషయాన్ని తెలియజేశామని తెలిపారు వృద్ధులు లబ్ధిదారులు పెన్షన్ నగదు కోసం ఇళ్ల వద్దనే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది .

## పింఛన్ల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పేద ,బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ప్రభుత్వమని తెలియజేశారు. ప్రతి నెల 1వ తేదిన ఫించన్లు పంపిణి చేయడం గర్వకారణమని తెలియజేశారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4వేలు, వికలాంగులకు 6 వేలు, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15 వేల రూపాయల పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది జయశ్రీ,తెలుగుదేశం పార్టీ నాయకులు బెస్త పాపన్న, బెస్ట్ శంకర ,మాసుల ప్రకాష్ తదితరువు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం.. బీహార్‌కు వరాలు

### - వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం అన్యాయం చేసి, బీహార్ కు వరాలు కురిపించిందని మాజీ ఎంపీ, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసినా కూటమి నాయకులు మాట్లాడకపోవడం దారుణమన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడానికి ఏపీ, బీహార్ ఎంపీలే కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో బీహార్‌కు ఒకలా.. ఆంధ్రప్రదేశ్‌కు ఒకలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ఏపీకి కొత్త ప్రాజెక్టులు సాధించుకోవడంలో సీఎం చంద్రబాబు వైఫల్యం చెందారని అన్నారు. బీహార్‌లో నితీష్‌కుమార్ సారథ్యంలోని జేడీయూ, బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాదిలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో వరాలు కురిపించారని పేర్కొన్నారు. ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సాధించింది ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఏపీ ప్రయోజనాలు కాపాడాలని సూచించారు.

# ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి చేస్తున్నాం

### - ముత్యాల చెరువులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** గత వైసిపి పాలనలో బటన్ నొక్కి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసారని, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాగానే ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి కట్టుబడి అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం కదిరి రూరల్ మండల పరిధి లోని ముత్యాల చెరువు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ గత ప్రభుత్వంలో పెన్షన్లు సంవత్సరానికి 250 నాలుగేళ్ల పాటు పెంచుకుంటూ 3000 చేసిందని, అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచి వృద్ధులకు రూ 4వేలు, వికలాంగులకు రూ 6వేలు పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు గ్యాస్ పంపి ణీ చేపడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలకే 21 కోట్లు ఖర్చు చేసి రోడ్లు మరమ్మత్తులు చేపట్టామని పేర్కొ న్నారు.



వీటితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సిమెంట్ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ముత్యాల చెరువు ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి కోసం ఈ ప్రాంత ప్రజలకు కొద్ది రోజుల్లోనే ఒక బృహత్తరమైన కార్యక్రమం చేపట్టి అభివృద్ధి చేయబోతు న్నామని తెలియజే శారు. అనంతరం పలువురుకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, ఎంఈఓ చెన్నకృష్ణ, టిడిపి శ్రేణులు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సకాలంలో పెన్షన్



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండలంలోని కోడి పల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం జారీ చేసిన గవర్నమెంట్ ఆర్డర్ ప్రకారం పింఛన్ పొందుతూ భర్త చనిపోతే, తదనంతరం భార్యకు పింఛను మంజూరు అయ్యే కార్యక్రమంలో భాగంగా అర్హులకు పింఛను అందజేసిన సచివాలయం సిబ్బందితో పాటు ఎంపీటీసీ కేవన్ గంగాధర్, ఎక్స్ సర్పంచ్ ఎం నాగరాజు, సీనియర్ నాయకులు డీలర్ రాజశేఖర్ రెడ్డి, అక్కులప్ప, ఆది అన్సర్, భాష, భాస్కర్ రెడ్డి, బాలాజీ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## నూతన డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ నూతన డిజిపి గా పదవి బాధ్య తలను స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్‌ను శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న మంగళగిరి లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు.

## లేపాక్షిలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలపై సమావేశం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి దుర్గదేవి పాపనేశ్వర వీరభద్ర స్వాములు ఉత్సవాలు జరిగే ఈనెల 25వ తేదీ నుండి మార్చి ఒకటో తేదీ వరకు లేపాక్షిలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం నందు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే ఐదు రోజులపాటు వచ్చే భక్తులకు అన్నదానము ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. కానుకలు హుండీలో వేసే విధంగా అక్కడక్కడ స్కానర్లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయం అభివృద్ధికి విరాళాలు ఇచ్చేవారు దేవాదాయ శాఖ వారిని సంప్రదించి విరాళాలు ఇచ్చి రసీదు పొందాలన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో దేవుని దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తితో పాటు దేవాదాయ సిబ్బంది, కమిటీ సభ్యులు, అర్చకులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ అంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదు లు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ముక్కు బడులు తీర్చుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## పిసిపి ఎన్‌డిటి చట్టంపై డాక్టర్స్‌కు అవగాహన ఉండాలి

### - డాక్టర్ ఈ బీ దేవి

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం సమావేశ భవనం నందు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్య అధికారులకు మరియు వివిధ స్కానింగ్ సెంటర్స్ డాక్టర్స్ కు గర్భస్థ పిండ లింగా నిర్ధారణ నిషేధిత చట్టంపై ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న డాక్టర్స్ మరియు సిబ్బంది అలాగే ప్రవేట్ ఆసుపత్రిలో డాక్టర్స్ వారి సిబ్బంది తప్పనిసరిగా పిసిపి ఎన్టిటి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అన్న నినాదంతో ప్రజలను మేలుకొలుపుతున్నదని ఆడ మగ ఇద్దరూ సమానమేనని అందరం భావించాలని తెలియజేశారు. ఈ శిక్షణ నందు కర్నూల్ ట్రైనింగ్ సెంటర్ నుండి వచ్చిన ఈ నాగరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ఉమెన్ అండ్ చైల్డ్ సిడిపిఓ శ్రీదేవి ,కృష్ణమాచారి పాల్గొని ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను వివరించారు .ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పట్టణ డి యస్ పి శ్రీనివాసులు , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్ ,డాక్టర్ అనుపమ జీన్స్ ,డాక్టర్ నారాయణస్వామి ,డాక్టర్ రవిశంకర్ ,డెమో త్యాగరాజు ,డిప్యూటి హెచ్ఈఓ గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు చల్లగా ఉండాలి.. పింఛన్ లబ్ధిదారులు

**-ఒకటవ తేదిన వేతనంలా పింఛన్ ఇస్తున్నారు..**
**-ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్ధిదారుల ఆనందం..**
**-స్వయంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించిన సునీత..**



**రామగిరి మేజర్ న్యూస్:** ఒకటవ తేదిన ఉదయాన్నే తమకు వేతనంలా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో లబ్ధిదారులు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ ముత్యాలంపల్లి గ్రామంలో ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయాన్నే గ్రామానికి వెళ్లి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ పింఛన్లు పంపిణీ చేశారు. దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారు తమ సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. పింఛన్ నెల నెలా ఇంటి వద్దకే తెస్తున్నారా అని ఆరా తీశారు. తమకు పింఛన్లు అందుతున్నాయని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒ?క దేవుడిలా మాకు సాయం చేస్తున్నారని వారన్నారు. గతంలో పింఛన్ కోసం కార్యాలయాలు చెట్టు తిరిగి అలసిపోయే వాళ్ళము ఇప్పుడు చంద్రబాబు వచ్చాక ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారని చంద్రబాబు చల్లగా ఉండాలని లబ్ధిదారులు దీవించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మాట ఇచ్చినట్టుగానే వెయ్యి రూపాయలు పెంచి పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయని.. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి పింఛన్లు ఇచ్చారని.. అర్హులైన వారికి పింఛన్లు తొలగించారన్నారు. వాటన్నింటినీ పునరుద్ధరించడంతో పాటు కొత్త కూడా పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, కాంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం పథకాలు ప్రవేశ పెట్టడం వైయస్సార్సీపీకే సాధ్యం!

**-ఫీజు రీఎంబర్స్మెంట్ ప్రవేశపెట్టిన ఘనత వైయస్సార్ దే.**
**-మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్య, వైద్యం పథకాలకు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంత ఖర్చు పెడితే అంత ఉపయోగం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తన నివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..... ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా విద్య వైద్యం విషయంలో వైఎస్ఆర్సిపి పార్టీ కే సాధ్యమైందని తెలిపారు. ఇటువంటి పథకాలు మెరుగైన సమాజమునకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ నిరంతర ప్రక్రియను దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని తెలిపారు. వీటిని ముందు తరాలకు, భవిష్యత్తుకు అందించాలని ఉద్దేశంతోనే ఈనెల 5 వ తేదీన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల కష్టాన్ని గుర్తించింది ఒక్క వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని తెలిపారు. పేద ప్రజల కుటుంబాలకు ఉన్నతమైన విద్యను అందించాలన్నదే లక్ష్యము అని వారు తెలిపారు. విద్య, వైద్య విషయంలో మెరుగైన సమాజంలో తలెత్తుకునే పరిస్థితిని కల్పించింది విద్య మాత్రమే అని తెలిపారు. 2,800 కోట్ల బకాయిని చంద్రబాబు పెండింగ్ పెడితే వాటిని ఆనాటి వైఎస్సార్సీపి ప్రభుత్వం చెల్లించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్యమును అందించడం జరిగిందని తెలిపారు. ఈనెల 5వ తేదీన చేపట్టిన కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

# సజావుగా పెన్షన్లు పంపిణీ - మున్సిపల్ కమిషనర్



**ధర్మవరం టౌన్, న్యూస్ :** పట్టణములోని 40 వార్డులలో పింఛన్లను సజావుగా పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పలుచోట్ల పింఛన్ల పంపిణీ తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. అంతేగాక ప్రతి పింఛన్దారునికి సకాలంలో అందించే విధంగా సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు కూడా ఆదేశించడం జరిగినది అన్నారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొత్తం పట్టణంలో 18,112 మందికి 7 కోట్ల 87 లక్షల 44 వేల రూపాయలను 20రకాల పెన్షన్ల రూపంలో అందించడం జరిగిందన్నారు. ఈ పెన్షన్లను ఈనెల మూడవ తేదీ లోపల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 96 శాతము పంపిణీ చేశామని తెలిపారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అభయ హస్తం పింఛన్కు 26 మంది (ఒక్కొక్కరికి 500 రూపాయలు), ఓ ఏపీ పెన్షన్ 6,813, చేనేత కార్మికులు 4,887, వితంతువులు 3,4 13, ట్రాన్స్ జెండర్స్ 15, కళాకారులు7, కాబ్లర్స్ 17 మంది, కలుగీత కార్మికులు 13 మంది, ఒంటరి మహిళలు 484 మంది, డప్పు కళాకారులు 19 మంది, చేపలు పట్టే వారు 18 అందరికీ ఒక్కొక్కరికి 4000 రూపాయలు, వికలాంగులు 2,259, కుష్టి వ్యాధి ముగ్గురు-ఒక్కొక్కరికి 6000 రూపాయలు, సాయి నీకు వెల్ఫేర్ పెన్షన్లు ఒకరు 5000 రూపాయలు, తల సేమియా, బోదకాలు, డయాలసిస్ వారు, కిడ్నీ ,లివర్, హార్ట్ వారు కు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు, మంచానికి పరిమితమైన వారు, ప్రమాదానికి పరిమితమైన వారికి ఒక్కొక్కరికి 15వేల రూపాయలు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. మొత్తం 18,112 మందికి పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కొంతమంది అనేవార్య కారణాల వలన తీసుకొని వారికి సోమవారం లోపల వారి ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని తెలిపారు.

## పేద మధ్యతరగతి
# వర్గాలకు బేషైన బడ్జెట్

**-మాజీ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత్ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసుగా 8వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి వర్గాలకు బేస్ అయిన బడ్జెట్ అని మాజీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి తిప్పేపల్లి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిప్పేపల్లి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రవేశపెట్టిన ఈ బుడ్జెట్ లో పేద,మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకొని వారికి ఉపయోగపడే విధంగ ఉద్యోగస్తులకు 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు . రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల 3 లక్షల పరిమితి నుండి 5 లక్షల వరకు పెంచడం, వెనుకబడిన వర్షపాతం తక్కువగల దేశ వ్యాప్తంగా 100 జిల్లాలలో ప్రధానమంత్రి ధన ధన్య కృషి యోజన ఏర్పా టు చేయడం అభినందనీయమన్నారు. త్వరలో గ్రామాలకు జల్ జీవన్ మిషన్ ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం 2028 వరకు పొడిగింపు అర్బన్ ఛాలెంజ్ బోర్డు ద్వారా స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయడం మెడికల్ సెట్లు రాబోవు సంవత్సరానికి 10 వేలు పెంపు రాబోవు 5 సంవత్సరాలు 75 వేల సీట్లు పెంపుదల ప్రతి జిల్లాకు కాన్సర్ ఆసుపత్రి నిర్మాణాలు కల్పించేలా బడ్జెట్లో ప్రవేశపెట్టడం అభివృద్ధికి సూచికలన్నారు.

## పదవీ విరమణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

**-విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండ లం, నసనకోట జిల్లాపరిషత్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యా యురా లు హొసూరు నాగరత్న పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మను సన్మానించి పాఠశాలకు ఆమె చేసిన సేవలను గూర్చి వక్తలు ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డిఎస్పిని కలిసిన టిడిపి నేతలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో శాంతి భద్రతలకు అందరు సహకరించాలని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. శనివారం టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, ధర్మవరం చెరువు సాగునీటిసంఘం అధ్యక్షుడు రేనాటి శ్రీనివాసులు, నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, అంబటిసనత్ కుమార్, సీబీఎన్ రామకృష్ణ, అమరా సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశా రు. అన ంతరం గతంలో పట్టణంలో పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితుల గురించి డీఎ స్పీ ఆరాతీశారు. పట్టణ శాంతిభద్రతలపై అందరి సహకారం కావాలన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** మార్కెండేయ స్వామి జయంతి సందర్భంగా పద్మశాలీయ బహత్తమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక మార్కెండేయ స్వామి ఆలయంలో మార్కెం డేయ ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. అనంతరం గొట్లూరు అనాదాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లుపంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయసంఘం పట్టణ అధ్యక్షుడు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షుడు జింకా నాగ భూషణం, ఎగ్జిక్యూటివ్ కమిటిసభ్యులు బాలకుల్లాయప్ప, వడుకల భాస్కర్, బుదారపు శీన, లక్ష్మీనారాయణ, గంగాధర్, ఊట్ల నరేంద్ర, పోలంకి పెద్దరెడ్డప్ప, జింకా గోవిందు, మారా పురుషోత్తమ, జింకా కంబగిరి, యారవ రాము, కరుణాకర, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారము ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఉంటుంది

**- ఆర్డీఓ మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ప్రతి సోమవారము నిర్వహిస్తామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ అధికారులు కూడా పాల్గొంటారని, కావున డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# బడ్జెట్లో ఏపీకి పెద్ద పీట

## – టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప హర్షం



హిందూపురం మేజర్ న్యూస్: 2025–26 సంవత్సరానికి గాను కేంద్ర వార్షిక బడ్జెట్ ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అంజనప్ప మాట్లాడుతూ నిర్మలమ్మ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఎనిమిదోసారి అవ్వడం ఒక విశేషమైతే.. దేశ చరిత్రలోనే తొలిసారిగా కేంద్ర బడ్జెట్ రూ. 50 లక్షల కోట్ల మార్కును దాటేయడం మరొక విశేషం. మొత్తం రూ. 50,65,345 కోట్లతో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇక ఈ బడ్జెట్లో ఏపీకి కేంద్రం వరాలు జల్లు కురిపించింది. రాష్ట్రానికి ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ తో పాటు విశాఖ స్టీల్‌కు, విశాఖ పోర్టుకు, రోడ్లు – వంతెనల ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. పోలవరం ప్రాజెక్ట్‌కు ఈసారి రూ. 5,936 కోట్లు ఇచ్చింది. పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా మరో రూ. 12,157 కోట్లు కేటాయించింది. విశాఖస్టీల్ కు రూ. 3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ. 730 కోట్లు కేంద్ర బడ్జెట్ లో ప్రతిపాదించారు. ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రహదారులు, వంతెనల నిర్మాణానికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ. 240 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, రాష్ట్ర ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు రెండొవ దశకు రూ. 242.50 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన కేటాయింపులపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప హర్షం వ్యక్తం చేశారు.

# రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

## – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్స్ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆకస్మికం గా తనిఖీ చేశారు. అందులో భాగంగా తొలు తగా వారు ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు వారు సూచించారు. అనంతరం ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్న రోగులను పరామర్శించి, ఆరోగ్యపరిస్థితి లను వారు అడిగితెలుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగె గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మాజీ ఎంపిటిసి నంజుండ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలసిన ఐ టిడిపి అధ్యక్షుడు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ను శనివారం ఐటీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ చారిత్రక గెలుపులో ఐటీడీపీ నాయకుల కీలక పాత్ర పోషించారని తెలిపారు. యువత మరింత ముందుకు వచ్చి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని, సూచించారు. ౧. ఈ సందర్భంగా జయప్రకాష్ నారా లోకేష్ ను పుట్టపర్తి సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకోవడానికి రావాలని కోరారు.

# ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని సీ.బండమీదపల్లి గ్రామంలోని స్వర్ణ భూమి ఫెర్టిలైజర్ ఎరువుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా లైసెన్స్ ,రా మెటీరియల్, రిజిష్టర్ , స్టాక్ రిజిష్టర్ ,ల్యాబ్ ,ల్యాబ్ రిజిష్టర్ ,తయారీ మిషినరీ, గోడౌన్ ని తనిఖీ చేశారు. ఎరువుల తయారీకి సంబంధించి ప్రతి నెల స్టాక్ రిజిష్టర్ ఉన్నత అధికారులకు పంపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి కార్యాలయ సిబ్బంది టెక్నికల్ ఏఓ బాలా నాయక్, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఆర్టీవో అవగాహన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కదిరి ఆర్టీవో శ్రీనివాసరావు శని వారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు మోటార్ వాహనదా రులతో రోడ్డు భద్రత మహొత్సవాలపై ర్యాలీతో మానవహారం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత మాసొత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని సీట్ బెల్ట్ ధరించాలని, 18 ఏళ్లలోపు వయసు గల పిల్లలు వాహనాలు నడపకూడదని అవగాహన కల్పించారు. రోడ్డు నియమాలను పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని మానవ ఆహారంలో ప్రమాణం చేయిం చారు. ఈ భద్రత మహొత్స వాలల్లో అసిస్టెంట్ ఎంబీఏ రాజేష్ ఎస్సై మల్లికార్జునరెడ్డి విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి వారి సంక్షేమానికి పెద్దపీట

## – బీజేపీ హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ నల్లపేట



హిందూపురం మేజర్ న్యూస్:–కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శనివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ముఖ్యంగా నిరుపేద,మధ్యతరగతి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ నల్లపేట పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారు. అదేవిధంగా రూ. 12 లక్షల ఆదాయం సంపాదించే వారికీ ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వటం అభినందనీయం. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ. 50 నుంచి రూ. 1.5 లక్షల వరకూ ఆదాయాన్ని కేంద్రం ప్రభుత్వం ఇచ్చినట్లే. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ వారి పలుకులను ప్రస్తావిస్తూ 8వ సారీ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ కి శు భాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్ తో నిరూపితమైయింది. ఎన్డీఏ పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగింది. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు ఇస్తూ.. ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్రానికి ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంతృప్తి వ్యక్తం చేసింది. ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతా దృక్పధానికి నిదర్శనం. గత ఐదు సంవత్సరాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య రంగానికి 85% నిధులు పెంచడం హర్షించదగ్గ విషయం. వ్యవసాయం సహా ప్రతి ఒక్క రంగానికి కేంద్రం పురోగమించడానికి అవసరమైన వనరులు సమకూర్చడం దగ్గర నుంచి పన్నుల భారం తగ్గించడం వరకూ ఎన్నో చర్యలు తీసుకున్నారు. పి. యం. దనదాన్య కృషియోజన పథకం ద్వారా 100 జిల్లాలో 17 కోట్లమంది రితులకు లబ్బది చేకూరుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కొళాయి అందించాలన్న మోడీ సంకల్పంతో ప్రారంభించిన జల్జీవన్ మిషన్ ద్వారా 100% పూర్తి చేయాలని 2028 వరకు ఈ పథకాన్ని పొడిగించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

# ఘనంగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జిల్లా కార్యాలయం ప్రారంభం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. జై యూనియన్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు హిందూపురంలో జిల్లా కార్యాల యం ఏర్పాటు చేసినట్టు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా మరియు హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎం ఈ కిఫాయతుల్లా చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాలు చేపట్టి యూట్యూబ్ రిపోర్టర్‌లతో ముఖ్య అతిథులు కాసేపు ముచ్చటించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ హిందూపురంలో జై యూనియన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని వారు అన్నారు. రాబోయే రోజుల్లో హిందూపురం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దక్షిణాది రాష్ట్రాలలోనే వార్తా విశేషాలను ప్రజలకు చేరవేస్తూ యూట్యూబ్ జర్నలిస్టులు మరింత అభివృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులను, విశిష్ట అతిథులను, సీనియర్ పాత్రికేయులను( జై) యూనియన్ నాయకులు పూల బొకే అందించి దృశ్యాల వాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు మార్గదర్శి మాళప్ప, బి అంజప్ప, (ఎంజెఎఫ్) మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ శ్రీ సత్యసాయి జిల్లా కన్వీనర్ ఎం నాగరాజు, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ రాష్ట్ర ఈసీ మెంబర్ షేక్ చాంద్ భాష, జిల్లా కార్యదర్శి అంజన్, జిల్లా ఉపాధ్యక్షురాలు శశికళ, జిల్లా కోశాధికారి నరసింహులు, జిల్లా ఈసీ మెంబర్స్ నవీన్ కళ్యాణ్, కె యాసిన్ మాలిక్, శంకర్, రామస్వామి, జై యూనియన్ సభ్యులు మంజునాథ్ రెడ్డి. మహేష్, మల్లికార్జున, అశ్వర్థ నారాయణ, ఉష, శివ, తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళాకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ఏ పీ ఎస్ ఆర్ టి సీ డిపో వారు ఫిబ్రవరి మొదటి వారం నుండి మహా కుంభ మేళా (ప్రయాగ రాజ్)కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసి నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ బస్సుల ద్వారా ప్రయాణికులు మహా కుంభమేళ ,అయోధ్య ,కాశి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. టికెట్ కావలసినవారు ఆర్టీసీ అధికా రులను సంప్రదించి టికెట్ పొందగలరని మేనేజర్ తెలియజేశారు. పూర్తి వివరాల కొరకు 9440834715, 7382861323 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధులు రాబట్టడంలో

# సీఎం చంద్రబాబు శ్రమ ఫలించింది

– బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట

– కేంద్రపద్దులో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

– అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

**అనంతపురం మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని అనంతపురము జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షము వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యక్తిగత ఇంకం టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు ని.ధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు.

**ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత..**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత లభించడంపైన ఇవ్వడంపై వెంకటశివుడు యాదవ్




హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు సహా.. లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

**రొద్దం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని చోళేమర్రి గ్రామంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారి పాలన అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్యం అని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రతి మండల కేంద్రాల్లో ఏపి మార్క్ ఫెడ్ మరియు నా ఫెడ్ ద్వారా ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏడు వేల ఏడువందల యాభై రూపాయలతో కందులు కొనుగోలు చేసి వెంటనే రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మాటను కట్టుబడుతూ సాధారణ పెన్షన్లను రూ.3వేల నుంచి 4వేలకు, దివ్యాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి రూ.15వేల వరకు పెన్షన్లు పెంచారని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో



తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, చంద్రమౌళి, కన్వీనర్ నరహరి, శ్రీనాథ్ చౌదరి, సర్పంచ్ జనార్ధన, మారెప్ప, వ్యవసాయ అధికారులు ఏడి స్వయంప్రభ, మార్క్ ఫెడ్ డియం గీత, ఏవో నివేదిత తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అశ్వత్థ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

– స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జెసి దంపతులు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దపప్పూరు మండలంలో శ్రీ అశ్వర్థ నారాయణస్వామి, శ్రీ చక్ర బీమా లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేడు శనివారం నుండి అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలను చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామిని దర్శించుకోవడానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే 1,8,15,22 తేదీలలో నాలుగు శనివారాలు రాత్రి వేళలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలు హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున భక్తులందరూ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.

**స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జెసి దంపతులు**

అశ్వర్థ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జేసీ ప్రభాకర్ రెడ్డి దంపతులు స్వామి వారికి శనివారం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో అశ్వర్థ నారాయణస్వామి, శ్రీ చక్ర భీమ లింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.



## సాంప్రదాయ దుస్తులతోనే ఆలయ దర్శనం

– ఆలయ ప్రతిష్టను కాపాడే బాధ్యత అందరికీ ఉండాలి

– ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వెల్లడి

లేపాక్షి, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దేవాలయం దక్షిణ భారతదేశం లోనే శిల్పకళా వైభవానికి నిలయమైన దుర్గా వీరభద్ర పాపినేశ్వర స్వాముల దేవాలయ దర్శనం సాంప్రదాయ దుస్తులతో ప్రతి ఒక్క భక్తులు యాత్రికులు పర్యాటకులు రావాలని, అంతేకాకుండా రెండు రోజుల్లో ఈ నిబంధనలకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఆలయ ఆవరణంలో సాంప్రదాయ దుస్తుల బ్యానర్లను ఆవిష్కరించి దేవాలయ ముఖ్య భాగాలలో వాటిని ఏర్పాటు చేశారు. ఈ సాంప్రదాయాన్ని ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి పట్టు పంచలు వివిధ రకాల వస్త్రాలను ఏర్పాటు చేయడానికి త్వరలోనే కృషి చేస్తామన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సాంస్కృతి సాంప్రదాయాలను దేవాలయ విశిష్టతను కాపాడే బాధ్యత ఆంధ్రపై ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నరసింహామూర్తి ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకం కింద హోమ్ గార్డు నియామక పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ




పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించిన ఆంజనేయులు (హెచ్‌జి 182) తనయుడు ప్రసన్నకుమార్‌కు కారుణ్య నియామకం క్రింద హోమ్ గార్డు గా నియామక పత్రాన్ని జిల్లా ఎస్.పి వి.రత్న అందజేశారు. శనివారం ఎస్పీ చాంబర్లో ఈ నియామక పత్రాన్ని అందజేశారు. వారి కుటుంబ యోగ క్షేమాలను ఈ సందర్భంగా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. నిబద్ధతతో విధులు నిర్వహించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఆర్.ఐలు మహేష్, వలి, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, హోంగార్డ్ ఇంచార్జ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈబీసీ, కాపు, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా ఫిబ్రవరి 7వ తేదీ వరకు మండలంలోని అన్ని సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఏపీ ఓబి ఎంఎంఎస్ అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంవత్సరాల నుండి 50సంవత్సరాల మధ్య ఉన్నవారు అర్హులని తెలిపారు. అంతేకాకుండా బిఎల్ఓ కుటుంబాలకు చెందిన వారై ఉండాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రము జన్మదిన తేదీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్కు మొదలగు డాక్యుమెంట్లతో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వాట్సప్ గవర్నమెంట్ సేవలు కూడా ఉపయోగించుకునే అవకాశం ఉందని,వాట్సాప్ సేవల కోసం 9552300009 కు సంప్రదించవచ్చునని తెలిపారు. దేశంలోనే తొలిసారి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో 161 సేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పథకాలని ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకొందని తెలిపారు. వేగంగా పౌర సేవలు అందించడం, పారదర్శకత, జవాబుదారీతనములో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ సేవలు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట

**-ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయం**
**- జిఎం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి, ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయమని బిజేపి నాయకులు జిఎం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారు. ఇప్పుడు రూ. లక్ష ఆదాయం సంపాదించే వారికీ ఆదాయపు పన్ను లేదు. ఒక రూపాయి జాగ్రత్త చేసుకోవడం అంటే ఓ రూపాయి సంపాదించుకోవడమే అంటారు. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ. 50నుంచి రూ. 1.5లక్షల వరకూ ఆదాయాన్ని కేంద్రం ప్రభుత్వం ఇచ్చినట్లే. ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమయింది. ఎన్డీఏ పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగింది. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు ఇస్తూ ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్రానికి ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంతృప్తి వ్యక్తం చేసింది. స్టాక్ మార్కెట్లన్నీ పాజిటివ్ గా తీసుకున్నాయి. ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతా దృక్పధానికి నిదర్శనం. వ్యవసాయం సహా ప్రతి ఒక్క రంగానికి కేంద్రం పురోగమించడానికి అవసరమైన వనరులు సమకూర్చడం దగ్గర నుంచి పన్నుల భారం తగ్గించడం వరకూ ఎన్నో చర్యలు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప వరం. అన్ని కేంద్ర పథకాల్లోనూ ఏపీకి మంచి వాటా ఉంటుంది. అమరావతికి గత బడ్జెట్‌లో చేసిన సాయంతో రూ. 40వేల కోట్లు పనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చే నాలుగేళ్లలో హడ్కో ప్రపంచబ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్టంగా పొందుతోంది. విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లు నిర్మించే పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోంది. ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అరచేతిలోనే 161
# సేవలు అందుబాటులోకి తెచ్చాం

- -ఇక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- -వాట్సప్ గవర్నెన్స్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
- -మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం
- -విప్లవాత్మకమైన మార్పులతో తెలుగుదేశం
- -ప్రభుత్వం ముందుకెళ్తోందన్న ఎమ్మెల్యే

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సేవలు కావాలన్నా.. నెలలు తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉండేదని.. కానీ ఇప్పుడు అరచేతిలోనే 161 సేవలు అందుబాటులోకి తెచ్చామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని రాణినగర్, పాతూరు బ్రహ్మంగారి గుడి వద్ద ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వాట్సప్ గవర్నెన్స్ తెచ్చినందుకు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అన్నది దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. చిన్న సర్టిఫికెట్ కావాలన్నా గతంలో కార్యాలయం చుట్టూ తిరిగేవారని ఇక ఆ అవసరం ఉండదన్నారు. కేవలం సెల్ ఫోన్ ఉంటే చాలని 161 సేవలు పొందవచ్చని దగ్గుపాటి వివరించారు. త్వరలో మరిన్ని సేవల్ని అందుబాటులోకి తెస్తామని. కేవలం ఒక వాట్సప్ ఫిర్యాదుతో సమస్యలు పరిష్కరించబడుతాయన్నారు. దీనిపై రాష్ట్ర స్థాయి నుంచే మానటరింగ్ ఉంటుందని నిర్లక్ష్యానికి తావులేదన్నారు. పైగా ఈ విధానం ద్వారా వచ్చే సర్టిఫికెట్లలో మోసాలకు తావు లేకుండా క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన వ్యవస్థను సరి చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.




## ఏవో రాంప్రసాద్ మీద విచారణ చేస్తున్న డాక్టర్ బాలాజీకు వినతిపత్రం అందజేత



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పరిపాలన అధికారి ఏవో రాంప్రసాద్ రావుపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోవాలని గుంతకల్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేశ్, నాయకులు శనివారం రాంప్రసాద్ మీద విచారణ చేస్తున్న డా బాలాజీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి సురేశ్ మాట్లాడుతూ ఏవో రాంప్రసాద్ రావు మీద కింద కనబరిచిన విషయాల మీద మా పార్టీ ఆధ్వర్యంలో 26/12/2024 తేదీన హాస్పిటల్ సూపర్డెంట్‌కు ఏవో రాంప్రసాద్ మీద వచ్చిన ఆరోపణ మీద విచారణ చేసిన అధికారి డాక్టర్ టి ఎన్ దివాకర్‌కు 28/2/2025 తేదీన, డిసిహెచ్ఎస్ కు 3/1/2025 తేదీన, 6/1/2025 తేదీన జిల్లా కలెక్టర్‌కు, 23/1/2025 తేదీన వెలగపూడిలో సచివాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు ఏవో రాంప్రసాద్ చేస్తున్న వికృత చేష్టలను వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అయినా ఇప్పటివరకు ఏవో రాంప్రసాద్ మీద ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఇప్పుడు కూడా కింద విషయాలను తమ దృష్టికి తీసుకొని రావడం జరుగుతున్నది. తమరి విచారణ పూర్తయిన తర్వాత అయినా వెంటనే ఏవో రాంప్రసాద్ మీద చర్యలు తీసుకుంటేనే తమరు విచారణ మీద ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, పిఓడబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి ఆశాబి, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు నారాయణ, విశ్వనాథ్, షేక్షావలి, రాందాస్, రంగనాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బీమా రంగంలో
# 100% ఎఫ్డిఐ నష్టదాయకం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** బడ్జెట్ సమావేశాల్లో బీమా రంగంలో ఎఫ్ డి ఐ పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చే అవకాశం ఉందని అందుకు అఖిల భారత బీమా ఉద్యోగ ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని, అదే జరిగితే మేము సమ్మెకైనా వెనకాడం అని ప్రధాన కార్యదర్శి, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ తాడిపత్రి బ్రాంచ్ జి.రాము శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన మేరకు, బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 74% నుండి 100% కు పెంచడం బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదు. 100% ఎఫ్డిఐ అంటే అర్థం – స్వదేశీ భాగస్వామి కంపెనీ లేకుండానే – ఒక విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీ భారత దేశంలో నేరుగా ఏర్పాటు కావడం. ఇదే జరిగితే భారతదేశంలో 1956 కు ముందు పాలసీదారులను ముంచేసిన మోసాలు పునరావృతమవుతాయి. గ్రామీణ ప్రాంతాలకు కూడా బీమా రక్షణ విస్తరింపజేసి, పాలసీదారులకు చెల్లింపులు బాధ్యతగాను, సకాలంలోనూ చేస్తూ, దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి ని పరోక్షంగా ఈ నిర్ణయం దెబ్బతీస్తుంది. ప్రస్తుతం 74% పరిమితి ఉన్న ఈ పరిస్థితిలో కూడా, కొత్తగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆ మేరకు కూడా వచ్చింది లేదు, ఉపాధి అవకాశాల్ని సృష్టించింది లేదు, బీమా రక్షణను గ్రామీణ ప్రాంతాలకు అదనంగా విస్తరించింది లేదు, దేశాభివృద్ధికి సహకారం అందించింది లేదు అన్నారు.మరి ఎందుకని 100% ఎఫ్డిఐ ని అనుమతిస్తున్నారు? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు అని అన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోండి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి ఎక్స్చేంజ్ పోలీస్టేషన్ పరిధిలో కల్లు గీత కార్మికుల నుంచి మద్యం దుకాణం నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎక్స్చేంజ్ సీఐ గడ్డం నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాలి కులానికి ఒక మద్యం షాపు కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తిగలవారు ఫిబ్రవరి నెల 5వ తేదీ సాయంత్రం ఐదుగంటల లోపు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు కుల ధృవీకరణ పత్రం జతపరచాలని, ఉప కులం కూడా తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. లేని పక్షంలో సంబంధిత తహసిల్దార్ నుంచి ఉపకుల ధృవీకరణ పత్రం జతపరచాలని తెలిపారు. ఫిబ్రవరి 7న జిల్లా కలెక్టరేట్లో లాటరీ తీయనున్నట్టు ఆయన తెలియజేశారు.




## అనంతపురం కోసం పరుగు టీ షర్టు, గోడపత్రిక ఆవిష్కరణ..

### ఈగల్ వారి సే నో టూ డ్రగ్స్ ఫ్లాగ్ ఆవిష్కరణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపూర్ లో శాప్, ఈగల్ (ఎలైట్ యాంటీనార్కటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్), అహూడ, ఎన్ఎస్ఎస్ యూనిట్ – ఆర్ట్స్ కాలేజీ సహ భాగస్వామ్యంతో వీ వైబ్ సంస్థ నిర్వహించే అనంతపురం కోసం పరుగు ( వీ రన్ ఫర్ అనంతపురం) టీ షర్టు, గోడ పత్రికను శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. కార్యక్రమానికి శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ, ఈగల – ఎస్పీ నగేష్ , ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటశ్వర ప్రసాద్, అహుడ చైర్మన్ టి.సి. వరుణ్, అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిలుగా పాల్గొననున్నారు. కార్యక్రమం వివరాలను అనతపురం ప్రెస్ క్లబ్ లో వి వైబ్ సంస్థ అధినేత సజ్జ రాఘ వీణ, ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. సుధాకర్, ఎస్వియు ఎన్ ఎస్ ఎస్, మీడియా కోఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ లు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే వారి దైనందిన జీవితంలో కనీసం 30 నిమిషాలు నడక గాని, పరుగు కానీ భాగంగా ఉండాలని వారు అన్నారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుని నిర్మించుకోవాలన్నారు. యువతకు డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ వారిలో చైతన్యం తీసుకొచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక కలెక్టరేట్ దగ్గర నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో నగరవాసులు పెద్ద ఎత్తున పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. 10 కే, 3 కే, 5కే అంశాల్లో పరుగు పందెం ఉంటుందని తెలియజేశారు. ఇందులో 10కే లో పాల్గొనే వారికి మాత్రమే మొదటి ముగ్గురు మహిళా, పురుషులకు వేరుగా నగదు బహుమతి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాలరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముగారికి సోనియాగాంధీ క్షమాపణలు చెప్పాలి...

### బిజెపి జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పార్లమెంట్ లో బడ్జెట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించిన గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అట్టడుగు వర్గాల నుండి, ఎన్నో కష్టనష్టాలకోర్చి దేశ అత్యున్నత స్థాయికి ఒక ఆదివాసీ మహిళ ఎదగడం కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుంది అని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే సంఖ్యాబలం లేకున్నా రాష్ట్రపతి ఎన్నికలో ఆమెకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలిపి ఆమె ఓటమి కోసం కుట్రపన్ని విఫలమైంది అని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ పార్లమెంట్ లో రాష్ట్రప్రతి, దేశ ప్రథమ పౌరురాలిని “రబ్బర్ స్టాంప్” అని పిలవడం, ఆమెను “పేద మహిళ” అని ఎగతాళి చేయడం గిరిజన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ అహంకారపు భావజాలాన్ని సూచిస్తోంది అని విమర్శించారు. అట్టడుగు స్థాయి నుండి ఎదిగిన మన దేశ రాష్ట్రపతి అయిన మహిళా అధ్యక్షురాలిపై దాడి చేయడం అమానుషం అని,ఇందుకు సోనియా గాంధీ వెంటనే రాష్ట్రపతి గారికి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు.





## ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం

### పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి 24 గంటల విద్యుత్ సరఫరా

### రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

### విడపనకల్లు మండలం పాల్తూరులో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమకూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామ ప్రజలు మంత్రి మరియు జిల్లా కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటో తారీఖున 4,000 రూపాయలను ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏదో ఒక గ్రామంలో పర్యటన చేస్తూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తారీఖున ఏదో ఒక గ్రామంలో పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతున్నదన్నారు. అంటే ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతున్నదని తెలిపారు. ఆర్థికంగా ఎంత భారంగా ఉన్నా, కష్టమైనటువంటి పరిస్థితుల్లో ఉన్న, ఉన్న శక్తినంత వినియోగించి ఈరోజు సంక్షేమ కార్యక్రమాలను శ్రీకారం చుట్టడం జరుగుతున్నదని, ఇంకా రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రైతులను ఆదుకునే కార్యక్రమం ఇలాంటివి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి సమ తూకంలో తీసుకెళ్లడం కేవలం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పింఛన్ మూడు నెలలు పాటు ఎవరికైనా రాకున్నా, వారికి ఒకేసారి మూడు నెలల పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి సంబంధించి 9గంటల వ్యవసాయ విద్యుత్తు 25 కేవి ట్రాన్స్ఫారంను 24 గంటలు పాటు నిరంతరం విద్యుత్ అందించే విధంగా మార్పు చేసి ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించడం జరిగింది. పాల్తూరు గ్రామంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను ఒకటవ తేదీనే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీపై ఉదయం నుంచే మానిటర్ చేస్తున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి. శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఓ షకీలా బేగం, తహసీల్దార్ టి. కె. చంద్రశేఖర్, ట్రాన్స్కో ఎ.ఇ సత్యం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయం తెలియజేశారు.

### చాలా సంతోషంగా ఉంది - సన్నన్న గారి శాంతమ్మ ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు :

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మాది నిరుపేద కుటుంబం. నాకు వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు అందించారు. గత ప్రభుత్వం నాకు 3వేల రూపాయల పెన్షన్ అందించేది కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ రెండింతలు చేసి అందిస్తున్నారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నేను, నా భర్త, నా పిల్లలు పింఛన్ డబ్బులు పైన ఆధారపడి జీవిస్తున్నాము. పేదవారిని ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

### ముఖ్యమంత్రికి ధన్యవాదాలు - చాగునూరు మరెక్క ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు :

నాకు వృద్ధాప్య పెన్షన్ 4,000 రూపాయలను రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా కలెక్టర్ ఇంటి వద్దకే వచ్చి అందించారు. తాను ఇది కలలో కూడా ఊహించలేదు. గతంలో 3,000 రూపాయల పెన్షన్ వస్తుండగా, ఒకేసారి వెయ్యి రూపాయలను పెంచి 4,000 రూపాయల పెన్షన్ అందించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ తమలాంటి వృద్ధులకు ఎంతగానో అండగా నిలుస్తోంది. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## వితంతు పింఛన్లు పునరుద్ధరించడం మహిళల పాలిట వరం

### తెదేపా ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్ల పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా కింద వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు (మగ) మరణిస్తే బాధితుని భార్యకు ఎలాంటి దరఖాస్తు చేయకుండానే నిబంధనలు సడలించి తిరిగి అదే పింఛను వితంతు పింఛన్ గా పునరుద్ధరించి బాధితురాలకు అందించడం మహిళల పాలిట వరంగా తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ కొనియాడారు. శనివారం పదవ వార్డు సచివాలయం 3 పరిధిలోని సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన



వితంతు పింఛన్ లబ్ధిదారు గడిగే వన్నూరమ్మ కు అందజేశారు. లబ్ధిదారు భర్త గడిగే సూర్యనారాయణ వృద్ధాప్య పెంచను పొందుతూ గత డిసెంబర్ నెల మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృతుని భార్య గడిగే వన్నూరమ్మ వితంతు పింఛన్ కోసం ఎలాంటి దరఖాస్తు చేయకుండానే కూటమి ప్రభుత్వం సడలించిన నిబంధనలతో తాజాగా పింఛను మంజూరైనట్లు తెలిపారు. గతంలో భర్త వృద్ధాప్య పింఛన్ పొందుతుండగా భార్యకు అలాంటి అవకాశం ఉండేది కాదని, భర్త మృతి చెందితే వితంతు పింఛను మంజూరుకు దరఖాస్తు చేసుకుని వేచి చూసే పరిస్థితి ఉండేదని నాయకులు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు అలాంటి బాధిత మహిళలు ఎలాంటి దరఖాస్తు చేయకుండానే గతంలో భర్త పొందుతున్న పింఛన్ ను వితంతు పింఛనుగా పునరుద్ధరించి, బాధిత మహిళకు బదిలీ చేసే సాంప్రదాయాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. కొత్తగా వితంతు పింఛను తీసుకున్న గడిగే వన్నూరమ్మ, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ లు బెస్త రమేష్, నిమ్మల ప్రసాద్, డోనపర్తి ప్రతాప్, బోయ జగన్నాథ్, తెదేపా శ్రేణులు పుల్ల జయప్రకాష్, దేవి హరి, మృత్యుంజయ, మురళీకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నార్పలలో తప్పిన పెను ప్రమాదం

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణలో పెను ప్రమాదం తప్పింది.మినరల్ వాటర్ సప్లై చేసే ఓ ఆటో డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి అదుపుతప్పి,రోడ్డుపక్కనే ఉన్న చిల్లర దుకాణాన్ని ఢీకొట్టాడు.అనంతరం డ్రైవర్ ఆటోను అక్కడే వదిలేసి పరారయ్యాడు.ప్రమాద సమయంలో సమీపంలో ఉన్న స్థానికులు అప్రమత్తమై, ఆటోను పక్కకు జరిపారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగలేదు.దుకాణం యజమానిగా ఉన్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. అధికారులు దీనిపై దర్యాప్తు చేపట్టి,డ్రైవర్ను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కంది పంట తూకాలను పరిశీలించిన సిపిఐ నాయకులు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మార్కెట్ యార్డ్ నందు రైతులు పండించిన కంది పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సందర్భంగా తూకాలలో వ్యత్యాసం ఉందని రైతులు చెప్పగా మండల సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్ సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, మండల రైతు సంఘం నాయకులు ఉమర్ భాష, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవేంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ, పట్టణ అధ్యక్షుడు బాబి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలతో కంది పంటను కొనుగోలు చేయాలి, కానీ ఇక్కడ ఆ పరిస్థితులు లేవని 100 కేజీలు గాను కేజీ కేజీన్నర వ్యత్యాసంతో కందులు కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా రైతులు పంటను పసిపాపల పెంచి పంటను ప్రభుత్వ మార్కెట్లకు తెచ్చిన రైతులకు తూకాలలో మోసాలు జరుగుతున్నాయి బయట చూస్తే దళారులు మోసం చేస్తున్నారు ప్రభుత్వం చూస్తే వారికి సంబంధించిన వారు తూకాల్లో మోసం చేస్తున్నారు ఎక్కడ పోయినా రైతుల మోసాలకు గురవుతున్నారు కనుక ఆర్డిఓ, కలెక్టర్ పూర్తిగా పరిశీలన చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అదేవిధంగా రైతులు పండించే పంటను తేమ శాతంతో సంబంధం లేకుండా కూడా ప్రభుత్వమే మద్దతు ధరతో కొని రైతులు మోసపోకుండా చూడాలని, తూనికల శాఖ వారు త్రాసును పరిశీలించి త్రాసులో ఏవైనా మోసాలు జరుగుతూ ఉంటే వాటిని అరికట్టాలి, అదేవిధంగా మార్క్ ఫైడ్ ఉన్నతాధికారులు తూకాలను పూర్తిస్థాయిలో పరిశీలించలేదని ఈ పరిశీలనలో మాకు అర్థమవుతుందన్నారు. వెంటనే రైతులు మోసాలు గురికాకుండా చూడాలని ఉన్నతాధికారులని కోరుతున్నాము లేనిపక్షంలో రైతులను ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు శ్రీకారం చుడుతామని తెలియజేస్తున్నాము. సిపిఐ మరియు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గురుస్వామి, ప్రజా నాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.



### కళాశాలలో ఘనంగా

## విగ్రహావిష్కరణ కార్యక్రమం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సమాజంలో సేవ చేసే వారికి జనంలో గుర్తింపును తీసుకొస్తాయని, అటువంటి మనస్తత్వం కలిగిన వ్యక్తులు ఎప్పుడు ఆదర్శప్రాయులని వక్తలు అన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామీ డిగ్రీ కళాశాల ఆవరణంలో శ్రీ శంకరానంద గిరి స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు కేసి నారాయణ, డిఏ నెట్టప్ప విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ అధ్యక్షత వహించి ప్రారంభ ఉపన్యాసం చేశారు. తండ్రి చేసిన సేవలను స్మరించుకుంటూ వారి మార్గ నిర్దేశంలో నడుస్తామన్నారు. కళాశాలల అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి కేసి నారాయణ, నెట్టప్ప, ఆనాటి కమిటీ సభ్యులు విశేష కృషి చేశారని ఆయన తెలిపారు. మొదటగా కేసి నారాయణ విగ్రహ ఆవిష్కరణను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చల్లా కోదండరాం చేతులు మీదుగా ఆవిష్కరించారు. అలాగే డిఏ నెట్టప్ప విగ్రహాన్ని ఉమామహేశ్వర పీఠాధిపతి ప్రణవానంద స్వామి ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంచే కళాశాల ఆవరణలో నిర్మించిన అబ్దుల్ కలాం ఓపెన్ యాంపీ థియేటర్ ను ఆయన ప్రారంభించారు. అలాగే డాక్టర్ ఆర్ వి నాయుడు మెమోరియల్ లాన్‌ను అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రమణమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చల్లా కోదండరాం మాట్లాడుతూ కే సి నారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టం అన్నారు. కేసి నారాయణ జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేసి నారాయణ గారితో తనకున్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు. విద్యార్థి దశనుండే వారి ఆలోచన దృక్పథాన్ని సభికులకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కేసి నారాయణ నాటిన విద్య కుసుమం ఒక మహా వృక్షంగా అవతరించి ఎంతోమందికి ఉపాధి అవకాశం మరియు కొన్ని వేల మంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి, ఈ ప్రాంత విద్యాభివృద్ధిలో తన పాత్రను పోషించారని వారు కొనియాడారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి వారి చేసిన కృషి వెల కట్టలేనిది అన్నారు. వారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ శంకరానంద గిరి స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డిఎ మురళీకృష్ణ, గౌరవ అతిథిగా, ప్రత్యేక అతిథులుగా, అనంతపురం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రమణమూర్తి, ఏపీ ట్రాన్స్ కో విశ్రాంత డివిజనల్ ఇంజనీర్ చల్లా నారాయణ, సినిమా ప్రొడ్యూసర్ శ్రీ పూరిమెట్ల తిమ్మప్ప నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ శంకరానందగిరి స్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ కే రంగయ్య ,ట్రెజరర్ బి అశ్వర్థమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి. ఆదప్ప, ఎంసీ బాలయ్య ,ఆర్ వెంకటేష్ బాబు, టీవీ రంగయ్య నాయుడు, మధుమోహన్ లు మరియు కళాశాల డైరెక్టర్ పి గోపాల్ పాల్గొన్నారు. వారితోపాటు కేసీ నారాయణ కుటుంబ సభ్యులు డిఏ నెట్టప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు కేసీ నారాయణ శిష్య బృందం ఇరు కళాశాల విశ్రాంత ఉద్యోగులు పాల్గొని వారి గురించి స్మరించుకున్నారు.





### అంగరంగ వైభవంగా

## గుండ నాగప్ప స్వామి నాగ ప్రతిష్ట

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని కోర్రకోడు,చోళ సముద్రం గ్రామాల మధ్య రోడ్డు మార్గం ప్రక్కనలో ఉన్న గుండు నాగప్ప స్వామి మహోత్సవాలు అంగరంగ వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి మండల వ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు భక్తులు మహిళలు భారీగా తరలివచ్చి స్వామివారి హోమగుండము పూజలో పాల్గొన్నారు. శనివారం ఉదయం 8 గంటల నుండి వేద పండితులచే అనేక హోమాలు, గంగపూజ, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్య వాచనం, పంచ గవ్యం, రక్షక బంధనం, యాగశాల ప్రవేశం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట మొదల గు కార్యక్రమాలు వేద పండితుల ద్వారా చేపట్టారు, గుండు నాగప్ప స్వామి వారిని వివిధ పుష్పాలతో ఆకు పూజలతో స్వామివారిని సర్వంగ సుందరంగా వివిధ రకాల పూలమాలతో అలంకరణ చేపట్టారు. నేడు అనగా ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యక్రమాలు ముగించుకుని ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కోర్రకోడు భక్తజన బృందం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమాలకి అందరూ ఆహ్వానితులే అని ప్రతి ఒక్కరూ గుండు నాగప్ప స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు తీసుకొని వెళ్లాలని కూడేరు మండల ప్రజలను వారు కోరారు.



## వేడుకగా రజక యోధులు మడివాల మాచిదేవ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రజకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం కావాలంటే సమిష్టిగా, సమన్వయంతో ముందుకు సాగాలని రజక ఫెడరేషన్ మాజీ చైర్మన్, మాజీ మండలాధ్యక్షులు చాకలి నాగేశ్వరరావు, రాజశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కవిత హోటల్ సర్కిల్ లో రజక పితామహులు, రజక యోధులు మడివాల మాచిదేవ జయంతిని పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడివాల మాచి దేవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చాకలి నాగేశ్వరరావు, రాజశేఖర్ మాట్లాడుతూ మడివాల మతస్థాపకులు మడివాల మాచిదేవ 12వ శతాబ్దానికి చెందిన వారని గుర్తు చేశారు. మాచి దేవ కర్ణాటక లోని విజయపుర జిల్లా దేవర హిప్పరగి లో జన్మించినట్లు గుర్తు చేశారు. రజక యోధులు మడివాల మాచిదేవ ఆశయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని చెప్పారు. రజకులు ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. రజకులు ఎస్సీ సాధనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడాలని పిలుపునిచ్చారు. తమ సమస్యలను రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు బాలాజీ, గురు స్వామి, తిరుపతయ్య, చంద్ర, చిన్నా, శంకర్, నరేష్, సురేష్, నాగరాజు, రంగన్న, సుధాకర్, గుణ, శీను, మల్లికార్జున, రాము, సంజీవ, కేశన్న, రామాంజనేయులు, జయ, రాజు, తేజ, నాగభూషణం, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ మృతి

### బాధ్యత కుటుంబాన్ని ఓదార్చిన ఎంపీడీవో రవికుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రవికుమార్ శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఉరవకొండ ఎంపీడీవో రవికుమార్, ఏపీఓ విమల పెద్ద ముష్టూర్‌లోని మృతుని స్వగృహాన్ని సందర్శించి నివాళులర్పించారు. టెక్నికల్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.

## వేతన ఆదాయపు చెల్లింపు దారులకు ఊరట : ఆపస్




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్లో 2025 26 ఆర్థిక సంవత్సరానికి వేతనం మీద మాత్రమే ఆధారపడి ఆదాయపు పన్ను చెల్లిస్తున్న మధ్యతరగతి ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్ 75 వేలను కొనసాగిస్తూ 12 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి అదనంగా 60,000 ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించడం ద్వారా 1275000 లోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి ఆదాయపు పన్ను నుండి మినహాయింపు కల్పించడం, సీనియర్ సిటిజెన్లకు అదనంగా ఆదాయపు పన్ను మినహాయింపు 50 వేల నుండి లక్ష రూపాయలకు పెంచడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం ఆదాయపు పన్ను చెల్లింపు విధానంలో ఒకటి రెండు నెలల జీతం ఆదాయపు పన్ను చెల్లిస్తున్న తరుణంలో 12 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి 80000, 18 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి 70000, 25 లక్షల ఆదాయం లోపు ఉన్నవారికి 1,10,000 ఉపశమనం కలిగింది. దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఏర్పాటు రానున్న ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల మెడికల్ సీట్ల పెంపు సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తోందన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల వ్యర్థాలు

**- పెరిగిపోతున్న జల కాలుష్యం**

**- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు**



హిందూపురం మేజర్ న్యూస్:-రూరల్ మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో రసాయన పరిశ్రమల్లో వచ్చే వ్యర్థాల ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో జల కాలుష్యం ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో 7 రసాయన పరిశ్రమలు ఉండగా పరిశ్రమల యాజమాన్యాలు విచ్చలవిడిగా రాత్రిపూట ట్యాంకర్ల ద్వారా బహిరంగ ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రదేశాలలో వదిలేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు వారం రోజుల క్రితం ఈ విషయంపై కాలుష్య నియంత్రణ అధికారుల దృష్టికి తీసుకుపోతే నామమాత్రపు చర్యలు తీసుకున్నారు. పరిశ్రమల యజమానులు మమ్మల్ని ఎవఁడ్రా ఆపేవాడు అనే విధంగా శుక్రవారం రాత్రి కూడా పారిశ్రామిక వాడలో ఈ వ్యర్థాలను విచ్చలవిడిగా ట్యాంకర్ల ద్వారా బహిరంగ ప్రదేశాల్లో వదలడం జరిగింది. ఈ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం రీసైక్లింగ్ చేయడానికి విశాఖపట్నం లేదా నాయుడుపేట పంపించాలి. అందుకు అత్యధికంగా ఖర్చవుతుంది. అందువల్ల యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నారు. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో బోరు బావులు తవ్వితే ఈ రసాయనాల వాసన తో కూడిన నీరు వస్తుండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తద్వారా ప్రజల ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలా జరగకుండా యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని లేనియెడల ఈ విషయంపై ఆందోళనలు చేయాల్సి వస్తుందని స్థానికులు అంటున్నారు.

# ఎంజెఎఫ్ జిల్లా కన్వీనర్ నాగరాజుకు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు రహమత్ లాడ్జ్ కాంప్లెక్స్ లో శనివారం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనయ్‌తుల్లా, అసెంబ్లీ కోఆర్డినేటర్ కిపాయితుల్లా చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా పాల్గొన్న పలువురు సీనియర్ పాత్రికేయులు, వివిధ సంఘాల నాయకులను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా (ఎంజెఎఫ్) మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ సత్య సాయి జిల్లా కన్వీనర్ నాగరాజు ను జై యూనియన్ నాయకులు పూల బొకే అందించి దుశ్యాల వాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జై యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చాంద్ భాష మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు అదేవిధంగా అందరినీ కలుపుకొని ముందుకు పోయే మంచి మనస్తత్వం గల పాత్రికేయులు నాగరాజు కు ఇటీవల ఎంజెఎఫ్ జిల్లా కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ నాగరాజును ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కళ్యాణ్, యాసీన్, అంజన్, నరసింహులు, మహేష్, రామస్వామి, శంకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్ దిగువ, మధ్యతరగతి వర్గాలకు అత్యంత ఉపయుక్తం

**- బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి**



హిందూపురం మేజర్ న్యూస్: భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారత ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం వరుసగా 8 వ సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ పార్లమెంట్లో నిర్మల సీతా రామన్ దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషులోయ్ అంటూ గురుజాడ వారి మాటలను ఉటంకిస్తూ ప్రవేశపెట్టిన ఈ బుడ్జెట్ ప్రధానంగా దిగువ ,మధ్యతరగతి వర్గాలకు అత్యంత ఉపయుక్తంగా ఉందని ముఖ్యంగా వేతన జీవులకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల 3 లక్షల పరిమితి నుండి 5 లక్షల వరకు పెంచడం వెనుకబడిన వర్షపాతం తక్కువగల దేశ వ్యాప్తంగా 100 జిల్లాలలో పీఎం ధన ధన్య కృషి యోజన ఏర్పాటు 17 కోట్ల రైతులకు లబ్ది గ్రామాలకు జలజీవన్ మిషన్ ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం 2028 వరకు పొడిగింపు అర్బన్ ఛాలెంజ్ బోర్డు ద్వారా. స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయడం మెడికల్ సెట్లు రాబోవు సంవత్సరానికి 10 వేలు పెంపు రాబోవు 5 సంవత్సరాలు 75 వేల సీట్లు పెంపుదల ప్రతి జిల్లాకు కాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ఐఐటి ,ఐఐఎం విద్యార్థులకు 10 వేలకోట్ల ఉపకార వేతనాలు, అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయం ఎం ఎస్ ఎం ఈ ల రుణపరిమితి 5 కోట్ల నుండి 10 కోట్ల వరకు పెంపు యు డి ఏ ఎన్ పథకం ద్వారా 120 కొత్త విమానాశ్రయాలు పరిధిలోకి రాబోవు రోజుల్లో 4 కోట్ల నూతన ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుకో బోతున్నారు.ఇలా దేశంలో ప్రతి ఒక్కరికి ఆనంద పరిచే విధంగా చేసిన దానికి నిర్మలా సీతారామన్ కి పిడి పార్థసారథి ధన్యవాదములు చేశారు.

# విద్యార్థులకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ పరీక్షలు

**- సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ**



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని డివిడిబివిఎస్ చిన్మయ విద్యాలయం క్రీడా మైదానంలో సిక్స్ ఆంధ్ర ఎన్ సి సి బెటాలియన్ కల్నల్ ఎంఎస్ కులకర్ణి పర్యవేక్షణలో పలు పాఠశాలల నుండి వచ్చిన జెడి, జె డబ్ల్యు , జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్ విద్యార్థిని విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహించారు అందులో భాగంగా వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్, డ్రిల్ టెస్ట్ తదితర అంశాలలో విద్యార్థులను పరీక్షించారు ఈ పరీక్షలను సుబేదార్ బంకర్ కైలాస సుభాష్, సుబేదార్ అజిత్ కుమార్, సుబేదార్ రాజేష్ సింగ్, హవల్దార్ జేవియన్ రావు లు నిర్వహించారు. ఎన్‌సిసిలో చేరి నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, మానసిక ఉల్లాసం, అలవడతాయని అన్నారు. ఈ ప్రాక్టికల్స్ పరీక్షలకు పలు పాఠశాలల నుండి 650 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నుండి ఏఎన్ఓలు, సిటివోలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో ఏర్పాట్లను విద్యాలయ మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

**క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సిసి - ఎం శృతి :**



ఎన్‌సిసితో క్రమశిక్షణ సునిశిత పరిశీలన ధైర్యసాహసాలు నాయకత్వ లక్షణాలు అలవడతాయని, భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తుని తెలిపారు.

**అన్ని రంగాల్లోనూ అద్భుత అవకాశాలు - సాయి రిత్విక**



పై చదువులకు ఉద్యోగ అవకాశాలలో అద్భుతమైన అవకాశాలను అందుకోగలుగు తామని, రక్షణ రంగాల్లో వెళ్లే వారికి ఇది మంచి అవకాశం, మన సాంస్కృతిక కళలు సాంప్రదాయాలు అలవాట్లను తెలుసుకోగలుగుతామని సాయి రిత్విక తెలిపారు.

**చదువుతో పాటు ఆటలు ముఖ్యం - మనస్వి**



ఎన్‌సిసితో యువతలో చురుకు దనం చదువుతోపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా ఉంటామని, క్రమశిక్షణ తో పాటు శారీరక దృడత్వం, మానసిక ఉల్లాసం ఉత్సాహంతో ఉంటామని ఎన్‌సిసి అందరికీ ఎంతో ఉపయుక్తం అని మనస్వి తెలిపారు.

# నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి - ఎంఎస్ఎఫ్ డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న దారుణ ఘటనపై హిందూపురం లోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతులు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ దాదాపుగా విద్యార్థి చనిపోయి వారం రోజులు కావస్తున్నా అధికారులు యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైనచర్య అని తక్షణమే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే కళాశాల గుర్తింపును రద్దు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన దశలవారీ ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఆ కుటుంబానికి సామజిక, ఆర్థిక రంగాల్లో అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు మధు, లోకేష్, కిరణ్ పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈనెల 14, 15 జరుపుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రాంప్రసాద్ నాయక్ కోరారు. ఆయన మాట్లాడుతూ దేశంలో బంజారాలు 15 కోట్ల మంది ఉన్నారని, బంజారాల ఆరాధ్య దైవం, సంస్కృతి, సంప్రదాయాలు గొప్పగా జరుపుకునే అవకాశం కల్పించాలని అందుకే శ్రీ సేవాలాల్ మహారాజ్ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహం పార్లమెంట్ ఆవరణలో ఏర్పాటు చేయాలని, బంజారాల హతిరామఠం ఆస్తులను కాపాడాలని, టిటిడి పాలక మండలి ఏర్పాటు చేయాలని గిరిజ నులకు అవకాశం ఇవ్వాలని కోరారు.



## మడివాల మాచయ్య జయంతి ఉత్సవాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని మల్లాపురం లే అవుట్ లో రజకుల కులదైవం మడివాల మాచిదేవుడి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడివాల మాచిదేవుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం రజక నాయకులు మాట్లాడుతూ రజకులందరూ సమిష్టిగా, సమైక్యంగా ఉండాలన్నారు. రజకుల కోసం ప్రత్యేకంగా కళ్యాణ మండపాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకె ళ్లేందుకు అందరూ సహకరించాలని రజక కుల పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి, మెచ్చిరి శివశంకర్, మార్కెట్ వన్నూరుస్వామి, గోవిందవాడ తిప్పేస్వామి, భీమా రమేష్ పంపాపతి, సిద్దేశ్, కంబయ్య, చిప్పగిరి స్వామి, రామదుర్గం భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆశాజనకంగాలేని కేంద్ర బడ్జెట్.



మడకశిర, మేజర్ న్యూస్ :శనివారం పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామాన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ వలన రాష్ట్రానికి ఉపయోగం లేదని సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నీలకంటాపురం గ్రామం లో శనివారం ఆయన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, రాష్ట్రం లోని యువతకు అదేవిధంగా రైతులకు ఈ బడ్జెట్ వలన ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో 25 మంది పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపినప్పటికి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేర్చలేక పోతున్నరన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న యువతకు ప్రస్తుతం ఉద్యోగాలు కేంద్ర ప్రభుత్వం కల్పించడం లో విఫలం చెందిందన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక వారు అప్పుల ఉభిలో చిక్కున్నారని సిడబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి తెలిపారు.

## పౌర హక్కులపై అవగాహన

తనకల్లు, మేజర్ న్యూస్: పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఈ తోడు గ్రామ ఎస్సీ కాలనీలో తాసిల్దార్ శోభా సువర్ణమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు చెరుకూరి గంగులయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగులయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన ప్రాథమిక హక్కులపై ప్రజలకు అవగాహన తో పాటు క్లుప్తంగా వివరించారు. హక్కులను ఎలా వినియోగించుకోవాలని, హక్కుల వల్ల కలిగే లాభాల గురించి తెలియపరిచారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, మద్యపానం ఇలాంటి కార్యక్రమాలకు స్వస్తి పలకాలన్నారు. మన బిడ్డలే మనకు సర్వస్వమని వారిని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు. తాసిల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లా డుతూ సమాజంలో అందరూ సమాన మేనని మన పిల్లల ఎదుట మనం దురలవాట్లు చేయకూడదని వాటిని పూర్తిగా వదిలిపెట్టి అభివృద్ధి వైపు దృష్టిసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ కోటకొండ కిష్టప్ప, పోలీస్ సిబ్బంది నాగరాజు, వెంకటేశు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన మండల అధ్యక్షుడు బాబ్జాన్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఇటీవల భారతీయ జనతా పార్టీ అధిష్టానం జిల్లాల అధ్యక్షులను నియామకం చేపట్టింది. అందులో భాగంగానే శ్రీ సత్య జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి జిఎం శేఖర్ ను నియమించడం జరిగింది. శనివారం కదిరి పట్టణానికి విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడిని ఎన్ పి కుంట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బాబ్జాన్ కలిసి అభినందనలు తెలియజేశారు. జిఎం శేఖర్ నాయకత్వంలో కదిరి నియోజకవర్గంలో పాటు నంబులపూలకుంట మండలం లో బిజెపి మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు. అనంతరం బాబ్జాన్ జిల్లా అధ్యక్షుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంబులపూలకుంట మండల సీనియర్ నాయకులు గురువురెడ్డి, నాయకులు రమణ, చాంద్ బాషా, మోహన్ రెడ్డి ,కొట్టం మహేష్, ఇతర నాయకులు ఉన్నారు.

# పోలీస్ వృత్తి అంటేనే ఓ గొప్ప సేవ

### – ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ ఒక ఘట్టం – జిల్లా ఎస్పీ వి రత్న – పోలీస్ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్ వృత్తి అంటేనే ఒక గొప్ప సేవ అని సమాజానికి మనం చేసే సేవలు దగ్గరగా చూడటానికి ఏకైక వృత్తి అంటే అది ఒక పోలీస్ వ్యవస్థేనని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పదవీ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జనవరి 31న పదవీ విరమణ పొందిన వజుతుల్లా ఏఎస్ఐ ధర్మవరం టూ టౌన్ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రామగిరి, రామలింగారెడ్డి, ఎఆర్ఎస్ఐ పుట్టపర్తి, సుబ్బరంగయ్య ఎఆర్ఎస్ఐ పదవి విరమణ పొందిన వీరికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి, పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం అంకితభావంతో సేవలు అందించారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. పోలీసు వ్యవస్థలో బాగా పనిచేస్తే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతగా నిర్వర్తించారని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆరోగ్యవంతమైన శేషా జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐలు మహమ్మద్ వలి, మహేష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐ వీరన్న, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫీజు పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసిపి సమన్వయకర్త వీరాంజనేయులు

శింగనమల,మేజర్ న్యూస్ : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై ఈనెల 5వ తేదీ చేపట్టబోతున్న 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పిలుపుని చ్చారు. శింగనమల మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో ఫీజు పోరు పోస్టర్లను నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ మరియు వైసిపి నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లి,దండ్రులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం



అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈనెల 5 తేదిన జరిగే ఫీజు పోరు కార్యమంలో శింగనమల నియోజకవర్గంలోని విద్యార్థులు వారి తల్లి,దండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్, వైసీపీ నాయకులు శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి,చాగంటి గురునాథ్ రెడ్డి,దాసరి వెంకటరమణ,శ్రీకాంత్ రెడ్డి,భాస్కర్ యాదవ్ , భాస్కర్ రెడ్డి,బెస్త ప్రసాద్, సాయి, నాగలగుడ్డం ఆది, రామకృష్ణా రెడ్డి,శరత్ చంద్రారెడ్డి,మల్లికార్జున్ రెడ్డి, పత్తి లక్ష్మీనారాయణ రెడ్డి,ఉల్లికల్లు వెంకట నారాయణ, గొల్ల రాము,నాయనవారిపల్లి రంగస్వామి,నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తమార్కండేయ జయంతి ఉత్సవాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు స్వామి వారి మూలవిరాట్ కు రుద్రాభిషేకం, అష్టశతనామావళి, పంచామృతాభిషేకం గావించి ప్రత్యేక పూజలు నిర్వహంచారు. అనంతరం ధ్వజారోహణ, పతాకావిష్కరణ గావించి పాలబావిలో గంగపూజ నిర్వహించి, 108 కళశములతో స్వామి వారి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. తదనంతరం కలశారాధన, మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థ, ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ బహెూత్తమ సేవాకమిటీ సంఘం, మహిళా కమిటీ, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## డీజిల్ దొంగలు అరెస్ట్



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి రూరల్ పోలీసులు డీజిల్ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల మేరకు మండల పరిధిలోని తలారి చెరువు గ్రామ సమీపంలోని ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఆగి ఉన్న లారీ నుండి ఏడుగురు వ్యక్తులు బొలెరో వాహనంలో వచ్చి డీజల్ దొంగతనం చేస్తుండగా,గమనించిన సెక్యూరిటీ గార్డ్ వారిని పట్టుకోడానికి ప్రయత్నించగా ముగ్గురు వ్యక్తులు దొరకడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న రూరల్ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరారైన నలుగురు కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా కందికుంట యశోదా దేవి జన్మదిన వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి, కందికుంట నారాయ ణమ్మ ట్రస్ట్ చైర్మన్ కందికుంట యశోదా దేవి జన్మదిన వేడుకలను శనివారం కదిరి పట్టణం అడ పాల వీధి లోని గురుకులం బాలికల హాస్టల్ నందు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్ ఖాన్, ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షులు జేఎస్ మన్సూర్ , పకీరప్ప ఘనంగా నిర్వహించారు. విద్యార్థినుల నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. కందికుంట యశోదాదేవి మరెన్నో జన్మదిన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, కందికుంట నారాయణమ్మ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజశేఖర్, టిడిపి నాయకులు రోషన్,కి రణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి..

### - ఆర్ ఐ ఓ కార్యాలయం ముట్టడించిన ఐసా
### - ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి..
### - ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన డిమాండ్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థి బలవన్మరణానికి కారణమైన నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించరు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు వేమన ,జిల్లా అధ్యక్షకార్యదర్శులు రోదం శివ కుమార్, కమతం బాల కృష్ణ మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు అనేక కళాశాలలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ విషాదకర సంఘర్షణలు తరచుగా విద్యాపరమైన ఒత్తిడి మానసిక ఆరోగ్య సమస్యలు ఆర్థిక ఒత్తిడి సామాజిక ఒంటరితనం, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో తీవ్రమైన విద్యార్థులపై పోటీ వంటి క్లిష్టమైన తత్వాన్ని అలవాటు పడే విధంగా సంస్థలు చేయడం వలనే విద్యార్థులలో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాలవుతున్నారన్నారు. వీటిపై ఎవరైతే చర్యలు చేపట్టారో ఆ అధికారులు కళాశాలలతో కుమ్మక్కై ఆ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి వారు తయారు చేసుకున్న సొంత సిలబస్ కాని బోధన పద్ధతులు గాని విద్యార్థులకు ఇస్తున్న మెటీరియల్స్ గాని దేని పైన ప్రభుత్వం సంబంధించి నిబంధనలు ఉండవు దీనికి తోడు ఆ కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో తప్పుడు మాటలు చెప్పి జేఈఈ, ఐఐటి, ఇతర తప్పుడు కోర్సులను విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మబలికి మోసం చేయడం జరుగుతుంది నిజానికి విద్యార్థులను మొదటి సంవత్సరం నుండే ప్రభుత్వం కేటాయించిన పాఠ్యాంశాలకు దూరం చేసి వారికి కనీస సౌకర్యాలు లేని గదులలో బోధన చేస్తూ వారిని పూర్తిగా కళాశాలలోని బంధించి ఇబ్బందులకు గురి చేయడం గమనించవచ్చు అన్నారు. ఈ సంవత్సరంలోనే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు రెండు మూడు గమనించవచ్చు కానీ అధికారులు మాత్రం ఆ కళాశాలపై కనీస చర్యలు చేపట్టకపోవడం అధికారం నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఎందుకంటే ఆ కళాశాల నిర్వహిస్తున్న తప్పుడు కోర్సులకు జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు కూడా బాధ్యులే అన్నారు. మొన్నటికి మొన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి కళాశాల ఒత్తిడి తట్టుకోలేక కళాశాలలోనే అందరి ముందు ఆత్మహత్యకు పాల్పడిన ఆ కళాశాలపై ఇంతవరకు చర్యలు లేవు కాబట్టి ఇలాంటి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో జరుగుతున్న విద్యా దోపిడీకి విద్యార్థులు బలి కాకూడదంటే ప్రభుత్వం కేటాయించిన పాఠ్యాంశాలను మాత్రమే ఆ కళాశాలలో నిర్వహించే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు భీమేష్, కృష్ణమనోహర్ , రమణ, భారత్, రమేష్, అనిల్, పునిత్, మంజునాథ్, ఎర్రిస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చే తెలుగుదేశం ప్రభుత్వం

### – మొదటి నెలలోనే నాలుగు కీలక హామీలు నెరవేర్చాం – పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రభుత్వం ఇది అని.. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం మానేస్తే మంచిదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. నవోదయ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ, రాణి నగర్, రహమత్ నగర్ కాలనీల్లో ఉదయం 7 గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేస్తూ లబ్ధిదారుల స్పందన తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే అధికారులు పింఛన్ ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పింఛన్లు అందుకునే వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే కీలకమైన హామీలు నెరవేర్చమన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటింగ్ యాక్ట్ రద్దు వంటి హామీలు నెరవేర్చామన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తామన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసునన్నారు. వచ్చిన ఎన్నో 8నెలల్లోనే జగన్ రెడ్డి పెట్టిన అప్పులను భరిస్తూ ఓ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పై విమర్శలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పనితీరు ఏంటన్నది ఒక్క పింఛన్ దారులనడిగితే తెలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ లో మరో మూడు కీలక హామీలను నెరవేరుస్తామని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టతనిచ్చారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రెడ్డి, సచివాల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

### - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు - జూట్ బ్యాగుల తయారీ శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
### - తొలిసారి రూడ్ సెట్ ఆధ్వర్యంలో రుద్రంపేటలో శిక్షణ కార్యక్రమం
### - మహిళలు తయారు చేసిన బ్యాగులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తామన్న దగ్గుపాటి



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి మహిళల స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని రుద్రంపేట పంచాయతీలోని గ్రామ సంఘం కార్యాలయం లో రూడ్ సెట్ ఆధ్వర్యంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం లో పెద్ద ఎత్తున మహిళలు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ.. రూడ్ సెట్ సంస్థ ఇప్పటికే ఎంతోమందికి శిక్షణ ఇచ్చిందని వారు చాలా చోట్ల స్వయం ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఒక స్వచ్ఛంద సంస్థ ఈ విధంగా సేవలు అందించడం హర్షనీయమన్నారు. ప్రస్తుతం జూట్ బ్యాగుల తయారీలో మహిళలు పూర్తిస్థాయిలో శిక్షణ పొందితే వారికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. అనంతపు రంకి వస్త్రాలకు సంబంధించిన కార్పొరేట్ కంపెనీలు వస్తున్నాయని.. వీటిలో జూట్ బ్యాగులు విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం నగరంలో ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధిస్తున్నామని ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జూట్ బ్యాగులు వస్తే వాటికి మార్కె టింగ్ సౌకర్యం కూడా తాము కల్పిస్తామ న్నారు. మరోవైపు మహిళలకు అవసరమైతే రుణాలు కూడా ఇప్పిస్తామన్నారు. గతంలో మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో మహిళా సంఘాలను ముఖ్య మంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క మహిళ రెండు లక్షల రూపాయలకు తగ్గకుండా రుణాలు తీసుకొని స్వయం ఉపాధి సాధిస్తున్నారన్నారు. మహిళ లు అన్ని రంగాల్లో రాణించడం తోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, ఈవోఆర్డి వెంకట నాయుడు, పంచాయితి సెక్రటరీ హిదాయతుల్ల, ఏరియా కో ఆర్డినేటర్ సుభద్ర, ఏపీయం రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోనంకి భక్తవత్సలం నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, సింగమనేని రామాంజనేయులు, ఎస్ ఎం భాష, బోయపాటి బాలప్ప, కొత్తకోట ఖాసిం, వెంకట, నాగభూషణం, ఉప్పర ఆది, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# మడివాల మాచయ్య జయంతి వేడుకలు

### పాల్గొన్న రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలో మడివాల మడివాల మాచయ్య జయంతి వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పిలుపుమేరకు శనివారం రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రామాంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రజక నాయకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబు, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్, గుత్తి మండలం కార్యదర్శి లక్ష్మయ్య, తరుణ్ కుమార్ లాలూ స్వామి రవి పాల్గొన్నారు.



# రైతాంగాన్ని నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

## – ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున



౦౦ కేంద్ర బడ్జెట్లో రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి .మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధరకు చట్టం కావాలని, రైతుల అప్పులను రద్దు చేయాలని పోరాటాలు ప్రభుత్వాలు గుర్తించలేదన్నారు. అందుకు అనుగుణంగా మద్దతు ధర ప్రకటించకపోవడం , అప్పులను రద్దు చేయకపోవడం పట్ల నరేంద్ర ప్రభుత్వం రైతుల వ్యతిరేక ప్రభుత్వమని తెలిసిపోయిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బడ్జెట్లో ఈ ప్రతిపాదన లేకపోవడం పట్ల రైతులను నిరాశపరిచిందన్నారు. మరోపక్క కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మూడు లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నామని చెప్పడం ఇది ఒక ప్రకటనలకే పరిమితి అయిందన్నారు. రైతాంగానికి ఏ బ్యాంకుల్లో కూడా రుణాలు ఇవ్వడానికి ముందుకు రాలేదన్నారు. విత్తనాలు, ఎరువుల ధరలు తగ్గించడానికి ఎటువంటి ప్రకటనలు చేయలేదన్నారు. పప్పు ధాన్యాలు ఉత్పత్తి, స్వయం వృద్ధి పథకం అని పండ్లు, కూరగాయలు ఉత్పత్తి నూతన పథకం అని చెప్తున్నారు అన్నారు. పండిన పంటలను మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధర రాక నష్టాలకు అమ్ముకుంటున్నా రైతాంగానికి సరియైన మార్కెట్ సౌకర్యం కల్పించలేదన్నారు. రూ. 16 లక్షల కోట్ల ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు అప్పులను రద్దు చేసిన ఈ ప్రభుత్వం రైతాంగ అప్పులను రద్దు చేయడానికి ఎందుకు ముందుకు రాలేదన్నారు. ఇది పూర్తి స్థాయి కార్పొరేట్ ప్రభుత్వమే తప్ప రైతాంగ ప్రభుత్వం కాదని వారు పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపారు.

# దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్లేలా కేంద్ర బడ్జెట్

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి .జగదీష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వృద్ధి రేటు పెరగలేదని, ఎగుమతులు లేవన్నారు.రూపాయి విలువ బలహీనపడిందన్నారు.విదేశీ పెట్టుబడులు రావడం లేదని,ప్రభుత్వ రంగం అభివృద్ధి లేదని, కేంద్ర ప్రభుత్వ ఎనిమిదో బడ్జెట్ ఏడ్చినట్లుందన్నారు. ప్రస్తుత బడ్జెట్లో బీహార్లో ఎన్నికలు వస్తున్నాయని, ఆ రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు చేశారన్నారు. ఢిల్లీలో ఎన్నికల నదు ఉన్నందువల్ల మధ్య తరగతి ప్రజలకు కొద్దిగా ఊరట కలిగించారన్నారు. మన రాష్ట్రానికి ఆశించినంత నిధులు కేటాయించకపోగా, పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుండి 41 మీటర్లకు తగ్గించడానికి కేంద్రం నిర్ణయించడం, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం చేశారన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. వెనకబడిన జిల్లాలకు కేటాయించిన నిధుల పూసే ఈ బడ్జెట్ లో లేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్రం మద్దతు ఇచ్చినా ప్రత్యేక హోదా, ప్యాకేజీ ప్రకటించకుండా అన్యాయం చేసింది అన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపలేదని,విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు కేటాయింపులే గాని వాటిని ఖర్చు పెట్టడం లేదని, కేంద్ర బడ్జెట్ పూర్తిగా దేశ ప్రజలను నిరాశపరిచేలా ఉందని జగదీష్ విమర్శించారు.

# చీపులేటిలో ఉదయం ఆరు గంటలకే ఇంటింటికి పెన్షన్లు పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం ఆరు గంటల నుండి ప్రారంభమైనది ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగి నలిని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు..పెన్షన్ డబ్బులు అందుకున్న వృద్ధులు , లబ్ధిదారులు సంతోషం వ్యక్తపరుస్తూ ఇచ్చిన మాట ప్రకారం సమయానికి పెన్షన్ అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందిస్తున్న సచివాలయ సిబ్బంది నలిని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# నామమాత్రంగా ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

## – 16 పంచాయతీలకు గాను రూ. 8.75 కోట్ల వ్యయం

## – సిబ్బంది నుండి 19.86 లక్షల రూపాయలు రికవరికి అధికారుల అదేశం

**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా అధికారులు, సిబ్బంది వారం రోజులుగా నిర్వహించిన తనిఖీలు మొక్కుబడిగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ప్రజలు, ఉపాధి హామీ కూలీలు ఆరోపి స్తున్నారు. అక్రమాలను వెలికి తీయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు చెబుతున్నారు. మండల పరిధిలోని 16 పంచాయతీల్లో ఉపాధి హామీపథకం,తదితర శాఖల కింద రూ. 8,75 కోట్ల వ్యయంతో పనులు జరిగాయి. ఇందుకు సంబంధించి శనివారం మడకశిర పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో బహిరంగ సభ నిర్వహించి, సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అక్రమాలను అధికారులు వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు రూ 8.25 కోట్ల వ్యయం తో 667 వివిధ రకాల పనులు జరిగాయన్నారు .సామాజిక తనిఖీ బృందం సభ్యులు పంచాయతీల వారీగా వారం రోజులపాటు క్షేత్రస్థాయిలోనిర్వహించిన తనిఖీ వివరాలను ప్రజావేదికలో అధికారులు వెల్లడించారు..16 గ్రామ పంచాయతీల పరిధిలో సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది నుంచి రూ 19.86లక్షలు నిధులు రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎపిడి శివశంకర్ మాట్లాడుతూ :- గ్రామాల్లో కూలీలకు ఉపయోగపడే పనులు చేపట్టి కూలీల సంఖ్యను పెంచుతూ పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ఒక పంచాయతీలో అధికంగా నిధులు దుర్వినియోగం కావడంతో మరోసారి ఏపిడి ద్వారా పనులు తనిఖీ చేయాలని తెలిపారు. మండల ఉపాధి హామీ కార్యాలయం లో ఓ అధికారి ధనార్జనమే ధ్యేయంగా అందిన కాడికి దోచుకుని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లతో అవినీతి చేయిస్తూ అందిన కాడికి ముడుపులు తీసుకుంటున్నారని మండల



ప్రజలు వాపోతున్నారు .ఉపాధి హామీ ఓ అధికారి అలసత్వం వహించి నడుచుకోవడంతో ఇష్ట రాజ్యాంగ ఉపాధి హామీలో బిల్లులు చేసుకుని నడుచుకోవడంతో పలువురు కూలీలకు డబ్బులు పడకపోవడంతో అడిగితే మసిపూసి మారేడు కాయ చేసిన చందంగా అధికారులు నడుచుకుంటున్నారని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు .ఓ అధికారి ఆధ్వర్యంలో తప్పుడు మాస్టర్లు చూపించి పలువురు గ్రామ ఫీల్డ్ ఆఫీసర్లు సంబంధించిన మండల అధికారులకు ముడుపులు అందించి నడుచుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజ కవర్గంలో గ్రామసభలలో జరుగుతున్న సోషల్ ఆడిట్లో పలు విషయాలు పలువురు ప్రస్తావించిన పట్టించుకోకుండా తూ తూ మంత్రంగా అధికారులు నిర్వహిస్తూ, గ్రామసభలలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు . గ్రామ సభలలో సోషల్ ఆడిట్ అధికారులు చెప్పిన ప్రతి విషయంలో స్థానిక గ్రామస్తులు ప్రశ్నిస్తున్న సంబంధిత శాఖల అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం నడుచుకొని వివరాలు తెలుపుతున్నామని నీళ్లు నమ్ముతున్నారు . ఈ కార్యక్రమంలో డీఈవో రమణారెడ్డి . ఏపిడీవో నాగేశ్వరరావు , ఏపీడి లక్ష్మీనారాయణ ,ఎంపీడీవో సోను బాయి , ఎంపీడీవో రామారావు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 7న ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

## – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 7 న హైదరాబాద్ లో " వేల గొంతులు – లక్షల డప్పులు" పేరుతో మాదిగల సాంస్కృతిక ప్రదర్శన కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎం ఈ ఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్ లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అనంతపురం జిల్లా మాదిగలు డప్పులు సంకన వేసుకొని తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగలకు వెయ్యేళ్ళ భవిష్యత్ ఉంటుందని, మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు దక్కుతాయని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా 75 ఏళ్లుగా దేశంలో రిజర్వేషన్లు అమలు జరుగుతున్నప్పటికీ మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు దక్కని కారణంగా మాదిగలు వెనుకబడి ఉన్నారని అన్నారు. అందువల్ల మాదిగలకు జనాభా ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్ నాథ్, ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు బాణాసి శీనా, ధర్మవరం నేత బూదెప్ప, మాదిగ మహిళా నాయకురాలు కొమ్మూరి సునీత, ఎం ఈ ఎఫ్ నగర అధ్యక్షులు మీసాల నాగభూషణం, నారాయణ స్వామి, శింగనమల ఓబులేసు, పామిడి లాలెప్ప, వెంకటాపురం నరసింహులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడీఓని కలిసిన దాసరి వెంకట రమణ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నూతన ఎంపీడీఓగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఏ.భాస్కర్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగలగుడ్డం దాసరి వెంకట రమణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నూతన ఎంపీడీఓను పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి వెంకట రమణ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి, మంత్రిగారి నవీన్ ,నాగులగుడ్డం ఆది,యువ నాయకులు, బెస్త ప్రసాద్ ,మనోజ్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల ఆర్ అనంతపురం గ్రామంలో నిర్మించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు అనంతరం రైతులు పండించే కందులనకు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు ఉపయోగ కరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు రైతులకు నష్టం వాటిల్లె విధంగా కాకుండా లాభసాటిగా ఉండాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు పోరు'ను విజయవంతం చేయండి

### - దాసరి వెంకట రమణ



శింగనమల,మేజర్ న్యూస్ : విద్యార్థులకు అండగా వైఎస్ఆర్ సీపీ చేపట్టనున్న 'ఫీజు పోరు'ను విజయవంతం చేయాలని వైసీపీ యువ నాయకులు నాగులగుడ్డం దాసరి వెంకట రమణ పిలుపునిచ్చారు. శనివారం శింగనమల మండల కేంద్రంలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు విద్యార్థుల ఫీజులను విడుదల చేసేవారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు. ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని తెలిపారు. ఇలాంటి తరుణంలోనే విద్యార్థులకు తోడుగా ఉండేందుకు 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 5వ తేదీన ఉదయం 10.30 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలియజేశారు.శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ఫీజుపోరు'లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 5న చలో విజయవాడ విజయవంతం చేయండి

### - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఫిబ్రవరి 5న విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ హాల్లో జాతీయస్థాయి సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పుట్టపర్తి పట్టణంలోని సాయిఆరామం లో ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు , ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రామాంజినప్ప ఆధ్వర్యంలో జాతీయ సమావేశానికి సంబంధించి ఛలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కుంటిమద్ది ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేపట్టిన పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు న్యాయ ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు ్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే చొరవ చూపి, ఎస్సీ కమిషన్ రిజర్వేషన్ ఫలాలు మాదిగలకు అందించాలని కోరారు. అనంతరం ఏ,బి,సి,డి వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరుతుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆసాది గంగిశెట్టి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5న విజయవాడలో జరిగే జాతీయ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి మాదిగలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోవిందప్ప,జిల్లా నాయకులు పెనుకొండ నరసింహులు, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఆదిశేషు ,ఈశ్వర, పాల్గొన్నారు.



# పట్టాల పేరుతో దందా చేస్తున్న వ్యక్తులను నమ్మి మోసపోవద్దు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సి .జాఫర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పట్టాల పేరుతో దందా చేస్తున్న వ్యక్తులను ప్రజలు నమ్మి మోసపోవద్దని, పట్టాలు ఇప్పించే ఘనత ఒక్క సిపిఐ కే చెందుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాతూరు లోని వీరబ్రహ్మం దేవాలయం వద్ద ఉన్న పలు కాలనీలలో రెండోసారి సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఇంటి పట్టాల దరఖాస్తు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సి జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాల్లో ఇంటి పట్టాలిప్పిస్తామని పేద ప్రజల నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేస్తున్న సంగతి తెలియడంతో సిపిఐ పార్టీ వారిని గుర్తించి జైలుకు పంపడం జరిగిందన్నారు. ఇంకా మరి కొంతమంది అక్కడక్కడ బ్రోకర్లు తయారవుతున్నారని ఎవ్వరు కాని వారి మాటలు నమ్మి మోసపోకూడదని హెచ్చరించారు. పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలనీ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని జనవరి 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఒక సిపిఐ పార్టీ నే పట్టా దరఖాస్తులకు ఎటువంటి రుసుము తీసుకోకుండా పేద ప్రజలకు సేవలందిస్తోందన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున దరఖాస్తు సేకరణ చేసి ఆర్డిఓ కు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.ప్రతి ఒక్క దరఖాస్తు ఆన్లైన్లో ఎక్కించే బాధ్యత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇండ్ల పట్టాలు ప్రభుత్వం అందించేంతవరకు ప్రతి ఒక్కరు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు అలిపిర, రమణయ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సంతోష్ కుమార్, ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, చాంద్ భాష, నగర కార్యవర్గ సభ్యులు నాగప్ప, మురళి, కమ్మక్క, శ్రీనివాసులు, ఆచారి, భాష తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ సమారాధనకు సాయి ట్రస్ట్ ఆర్థిక సాయం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** గత నెల 19వ తేదిన ప్రభాకర్ చౌదరి కాలనీ అలమూర్ రోడ్ లో నివసిస్తున్న శంకర్ రెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి లో మృతి చెందగా అతనికి పిల్లలు ఎవరు లేకపోవడంతో బంధువులు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో అంతిమ సంస్కారాలు సాయి ట్రస్ట్ సంప్రదించగా వారి స్వగృహం కు వెళ్లి అంతిమ సంస్కారాల (కాల్చుట,పూడ్చుట) వలన ఉపయోగం లేదని వైద్య విద్యార్థుల పరిక్షల కొరకు మృత దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పచేప్తే బాగుంటుందని అతని భార్య లక్ష్మి ని ఒప్పించి వైద్య కళాశాలకు మృత దేహాన్ని డా.ఎస్. మాణిక్య రావు, అడిషనల్ డి.ఎం.ఇ మరియు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా శంకర్ నాయక్ ఫోరెన్సిక్ హెచ్.ఓ.డి మరియు డా.ఉమా మహేష్, అనాటమీ డిపార్టుమెంటు హెచ్.ఓ.డి లకు అందచేసారు. వారి కుటుంబ సభ్యులు అతనికి వైకుంఠ సమారాధన చేయాలనీ సాయి ట్రస్ట్ ను సంప్రదించగా రూ.7500/- ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ కార్యలయం లో అందచేసారు. అంతే కాకుండా ఆమె కు వితంతు పెన్షన్ వచ్చే విధం గా కలెక్టర్ ఇతర అధికారులను సంప్రదించి ఏర్పాటుచేస్తామని,41 వ రోజు మృతిని పేరా అంత్యేష్టి హెూమం, నారాయణ బలి హెూమం, పిండ ప్రధానం, మృతి నికి పిల్లలు లేకపోవడంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ పిండ ప్రధాన కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాతృమూర్తి శ్రీమతి వై.రుక్మిణి దాదాపు రూ.7500/- ఆర్థిక సాయం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ మాజీ ఎం.ఎల్.ఏ ప్రభాకర్ చౌదరి కుమారుడు మధుకర్ చౌదరి రూ.5000/- చంద్ర మోహన్ రెడ్డి, నవయువ భారత్ ట్రస్ట్ రూ.2500/-సహాయం అందించారు.

### ప్రభుత్వం స్పందించి ర్యాపిడో సంస్థను

# రద్దు చేయకపోతే ఆటోలు బంద్ చేస్తాం

### - CITU నగర కార్యదర్శి ముర్తుజా పిలుపు - 3వ తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** 2వ రోజు ఆటో కార్మికుల సమస్యల కోసం చేపట్టిన పాదయాత్రలో CITU నగర కార్యదర్శి ముత్తూజా మాట్లాడుతూ అనంతపురం నగరంలో సుమారు 20వేల మంది ఆటో కార్మికులు ఈ ఆటోరంగంపై ఆధారపడి ఉన్నారు, అనంతపురం చుట్టూ ఎటు చూసినా పనిచేసే ఏ ఒక్క పరిశ్రమలు లేక డిగ్రీలు, పీజీలు చేసిన యువకులు తమ కుటుంబం పోషించుకునే దానికి ఆటో రంగాన్ని ఎంచుకొని బతుకుతున్నారు, ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న అనంతపురంలో ఆటో కార్మికుల ఉపాధి లేక అల్లాడిపోతున్నారు, ఇలాంటి తరుణంలో నగరంలోకి ర్యాపిడ్ అనే ప్రైవేట్ సంస్థ ప్రభుత్వం అనుమతినిచ్చి ఆటో డ్రైవర్ల జీవితాలతో ఆడుకుంటున్నారు, ఆటో కార్మికులకు ప్రమాదంగా మారిన రాపిడో సంస్థ ను రద్దు చేయాలని ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం నాడు జరిగే కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ధర్నా ను జయప్రదం చేయాలని కోరారు. ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ అజం భాష, ఆదినారాయణ మాట్లాడుతూ జనవరి 31, ఫిబ్రవరి 1, తేదీలలో మొదటిరోజు రుద్రంపేట బైపాస్ నుండి రాంనగర్, గవర్నమెంట్ హాస్పిటల్, సాయి నగర్, సప్తగిరి సర్కిల్ వరకు సాగింది. రెండవ రోజు చిన్మయ నగర్ నుండి కాలేజ్, కలెక్టర్ ఆఫీస్, సంగమేష్ సర్కిల్, ఐరన్ బ్రిడ్జ ఆటో స్టాండ్ వరకు ఆటో సాగింది. ఈ యాత్రలో నగరంలోని ఆటో కార్మికులు పెద్ద ఎత్తున యాత్రలో పాల్గొని తమ సమస్యలను భగత్ సింగ్ ఆటో యూనియన్ దృష్టికి తీసుకొచ్చారు, మీరు చేస్తున్న ఈ పాదయాత్ర చాలా మంచి కార్యక్రమాన్ని కొనియాడారు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకి మేము సైతం పాల్గొని మద్దతు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న ఐ ఎఫ్ టి యు ఆటో కార్మికులకు కూడా మద్దతు తెలియజేశారు, అలాగే ముస్లిం ఐక్యవేదిక మైనార్టీ ప్రజా సంఘాలు కూడా మద్దతు తెలియజేశాయి. 3వ తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో నగరంలో ఆటో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రామలింగారెడ్డి, ఆటో యూనియన్ నాయకులు జెఎన్టియు శీన, రామంజి, రాజా, గఫూరు, ఉలిగప్ప, నారాయణస్వామి, ఇర్ఫాన్, కేఎస్ఆర్ శీనా, పెరుగోపాల్, గౌస్, నాగేంద్ర, రఘు, మరియు స్టాండ్ లీడర్లు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాదయాత్రలో ఆటో యూనియన్ కి మద్దతు తెలిపిన అనుబంధం గా ఉన్న అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలిపారు.

# ఘనంగా "బ్లూమూన్" ఇంటర్నేషనల్ పాఠశాల 15వ వార్షికోత్సవం

- చదువు కష్టంతో కాదు...ఇష్టపడి చదవాలి..  - తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా నడవడిక ఉండాలి
- తమవంతుగా రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాం
- బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్
- ముఖ్య అతిథులుగా కదిరి ఆర్డీవో ఎన్‌విఎస్ శర్మ, ఆర్టీవో శ్రీనివాసులు, సిఐ నిరంజన్ రెడ్డి,  డాక్టర్ మదన్ కుమార్





కదిరి, మేజర్ న్యూస్: చదువును కష్టం తో కాకుండా... ఇష్టంతో చదవాలి.. చిన్ననాటి నుంచే విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు..తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా నడవడిక ఉండాలని విద్యార్థులకు బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ సూచిం చారు. కదిరి పట్టణ సమీపంలోని ఎర్రగడ్డ గంగమ్మ మోరీ వద్దనున్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ పాఠ శాల 15వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు గా విద్యా సంస్థల అధినేత ఎం. శివశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, ఆర్టీవో శ్రీనివాసులు, కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఆఫ్ గ్రేడ్ సి ఐ నిరంజన్ రెడ్డి, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మదన్ కుమార్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సుందర్ మోహన్ రెడ్డి హాజరై విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఆటపాటలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులు వేసిన డాన్సులు ఆటపాటలతో సభా వేదిక దద్దరిల్లిపోయింది. చిన్న పిల్లలు వేసిన అల్లరి ముద్దుల డాన్సులు పలువురిని ఆకట్టుకున్నాయి. తమ పిల్లలు డాన్సులు వేస్తుండగా సభా వేదిక ముందు ఉన్న తల్లిదండ్రులు ఆనందంతో మునిగిపోయారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల అధినేత ఎం శివ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, విద్యాపరంగా భవిష్య త్తులో కూడా ఏమైనా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందు ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

తమ పాఠశాలలో విద్యా ర్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని ఆటపాటలతో ఆడిస్తున్నామన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం విద్యను పరిచయం చేసే విధంగా తోడ్పాటు అందిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తద్వారా అవార్డు కూడా అందిందని తెలిపారు. బ్లూ మూన్ శివశంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురు తెలుపుతూ ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ముఖ్య అతిథులకు హాజరైన ప్రముఖు లను విద్యాసంస్థల అధినేత శివశంకర్, సెక్రటరీ శ్రీదేవి, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లూమూన్ విద్యా సంస్థల సిబ్బంది, విద్యార్థులు. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

## - అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం




అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యా యం జరిగిందని అనంతపురం మేయర్ వసీమ్ వర్ణించారు. ఏపీకి నిధులు సాధించటం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తిగా విఫలం చెందా రన్నారు. టీడీపీ ఎన్డీయే ప్రభుత్వం లో భాగస్వా మిగా ఉంది అయినా కేంద్రం పై ఎందుకు ఒత్తిడి పెంచలేదన్నారు. చంద్రబాబు మద్దతుతో నే మోడీ ప్రభుత్వం నడుస్తోందని అయినప్పటికీ కేంద్ర బడ్జెట్ లో అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించలేదని, ఏపీలోని కరవు పీడిత ప్రాంతాలకు నిధులు కేటాయించకపోవడం దా ఋణం అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పేర్కొన్న పునర్విభజన చట్టం హామీలను పట్టించుకోలేదని తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. టీడీపీ కూటమికి 21 మంది ఎంపీలు ఉన్నా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడం లో విఫలం చెందారన్నారు.

# ఎస్ఈకి ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రెడ్ పవర్ డైరీ అందజేత



అనంతపురం మేజర్ న్యూస్ : 2025 నూతన సంవత్సరం ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయుసి ) రెడ్ పవర్ డైరీ ని అనంతపురం సర్కిల్ ఎస్ఈ సంపత్ కు శు క్రవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసి డిస్కం అదనపు ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, ఔట్సోర్సింగ్ రాష్ట్ర కోశాధికారి రమాదేవి, మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, బాలప్ప చంద్ర నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

